చందా వివరములు
ఆంధ్ర దినపత్రిక
(ఆదివారపు సంచికతో సహా)

	రు.	అ.	పై.
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు మాసముల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

300618

కె.వోర్ గారి
ఆయుర్వేద
మహాభృంగరాజ
తైలము
వెంట్రుకలనురాలనీయదు
తలబాధలనునివారించును

THE ANDHRA PATRIKA - MADRAS: సంపుటం 43. సంచిక 265 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO శుక్రవారం 28-12-1956 Reg. No.M. 1118 6 పేజీలు 1 అణా

ఎల్లల భోగట్టా మద్రాసు లోనే లభించింది

పటాస్కర్ సరిహద్దులను చూడబోరు: చర్చలు సమాప్తం

ఇందూరులో ఆంధ్ర మంత్రులతో సంప్రదింపులు: తర్వాత సమష్టి సమావేశం

మదరాసు, డిసెంబరు 27: ఆంధ్ర - మదరాసు సరిహద్దు తగాదా పరిష్కర్త శ్రీ హెచ్. ఫి. పటాస్కర్ మదరాసులో తమ చర్చలను ముగించారు.

నిన్న సాయంత్రం సచివాలయంలో మదరాసుమంత్రులతో 45 నిమిషాలు చర్చించారు.

చర్చలు ముగిసినతరువాత పత్రికా ప్రతినిధులతో "నాకు ఇక్కడ కావలసిన బోగట్టా యావత్తు తీసుకున్నాను. మంత్రులను మళ్లా కలుసుకోవలసిన అవసరం లేదు" అని శ్రీ పటాస్కర్ అన్నారు.

"ఇవ్వాళ తమిళరాజ్య సంఘం వారు ఒకవిజ్ఞప్తి ఇచ్చారు. కొంతమంది వ్యక్తులను, కొన్ని పత్రికలను రేపు వింటాను. ఇంకా ఇష్టమున్నవారువచ్చి చెప్పవచ్చును". అని చెప్పారు.

సాయంత్రం 4 గంటలకు ప్రారంభమైన చర్చలు 5 గంటలకు ముందే పూర్తి అయ్యాయి, వ్యవసాయ మంత్రి శ్రీ యాం. భక్తవత్సలం, ఆర్థిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం చర్చలో పాల్గొన్నారు. ఉద్యోగులలో ప్రధాన కార్యదర్శి శ్రీ డబ్ల్యు. ఆర్. యస్. సత్యనారాయణ, రిటిర్మెంటు బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎస్. వెంకటేశ్వరన్, ఆర్థిక కార్యదర్శి శ్రీ టి. వి. అనీస్ కూడ హాజరయి ఉన్నారు.

శ్రీ పటాస్కర్ మదరాసు మంత్రుల సహాయంతో మదరాసు ప్రభుత్వం తయారుచేసిన సరిహద్దుల పటాలు, లేఖలు పరిశీలించారు. నివాసప్రాంతాలైన పుట్టూరు, తిరుతణి, పొన్నేరిగాక ఇతర పరిహద్దు ప్రాంతాలు, హోసూరుకూడ చర్చకు వచ్చినట్లు తెలుస్తుంది.

మదరాసు మంత్రులను మళ్లా కలుసుకుంటారా అని అడుగగా ఈ విషయంలో చెప్పవలసింది ఇంకా ఏమీలేదని, అవసరమైతే ఆంధ్రమంత్రులతో చర్చించినమీదట ఆలోచించవచ్చునని శ్రీ పటాస్కర్ అన్నారు.

ఆంధ్ర మదరాసు పరిహద్దులకు సంబంధించిన సర్వ విషయాలు చర్చకు వచ్చాయని హోసూరుకూడ చర్చకు వచ్చిందా అనే ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

ఇందూరు కాంగ్రెసులో ఆంధ్ర మంత్రులచర్చ

పత్రికా ప్రతినిధులతో శ్రీ పటాస్కర్ ఇంకా ఇల్లా అన్నారు:- ఒకసీసం ఒకవైపువాదాన్ని తుంగుగా తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నాను. కాంగ్రెసు మహాసభలున్నందున ఆంధ్ర మంత్రులను వెంటనే కలుసుకొనుటకు వీలుకాదు. వీలు చేసి ఇందూర్‌లో కలుసుకొని చూట్లాడవచ్చును. ఆ తరువాత ఆంధ్ర మదరాసు ప్రభుత్వ ప్రతినిధుల సమక్షి సమావేశం జరుగుతుంది. ఈ విషయము పరిష్కారము మనకు కాలనిర్ణయం ఏమీ లేదు. అయితే సాధ్యమైనంత శీఘ్రంగా ఈ విషయాన్ని తేల్చివేయాలని నా ఉద్దేశ్యం. ఇది భూగోళము, జనాభా, భాషకు సంబంధించిన సమస్య. పరిహద్దులకు వెళ్ళవలసిన అవసరమూ లేదు. ప్రయోజనమూ లేదు. నేను వస్తూవుండగా తిరుత్తిలో కొంతమంది ఆంధ్రులు కలుసుకొని వారివాదమును చెప్పారు. అంతకు పూర్వము కొన్ని విజ్ఞప్తులను కూడ అందజేశారు. ఆభోగట్టాను పరిశీ

(4 వ పేజీ 6 కాలం చూడుము)

వాణిజ్య పంటల ఎగుమతి

రైతులకు లాభం సమకూర్చేందుకుఏర్పాట్లు

హైదరాబాదు, డిసెం 26: పొగాకు, కొబ్బరికాయ, పసుపు, మిర్చి, ఉల్లిపాయలు మున్నగు సరుకులను ఆంధ్ర ప్రాంతం నుంచి ఎగుమతిచేసే రైతులకు హెచ్చు లాభాలు వచ్చే మార్గాలు సూచించడానికి ప్రత్యేక సంఘాలను నియమించాలని వ్యవసాయ మంత్రి యోచిస్తున్నారు.

కొనీసు నుంచి ప్రతి సంవత్సరం 10 కోట్ల కొబ్బరికాయలు ఎగుమతి అవుతున్నాయనీ, ఎగుమతి చేసేవారు రైలు సేకులలో ఎండకు, వానకు సరియైన రక్షణలేదనీ కొబ్బరికాయల ఉత్పత్తిదారులు మంత్రికి విన్నవించారు.

రైతులు సరుకులను ఎగుమతి చేసే బస్తాలు గిడ్డంగులకు అధికంగా కట్టించే విషయం, రైల్వేఅధికారులు పరిశీలించగలరని మంత్రి ఒక రాయబార వర్గానికి హామీ ఇచ్చారు.

రైతులు సహకార సంఘాలుగా ఏర్పడితే ఎగుమతి హక్కులు పొందవచ్చునని ఆయన సూచించారు.

ఆసవారిస్థాలపై నిషేదం రద్దు

హైదరాబాదు, డిసెంబరు 26: ఆసవారిస్థాలపై నిషేధాన్ని రద్దు చేస్తూ ప్రభుత్వం నేడే గెజెట్‌లో ప్రకటన చేస్తోంది.

భవనాలప్రధాన ఇంజనీరు

హైదరాబాదు, డిసెంబరు 26: శ్రీ కాశీప్రసాద్ ఎం సెల 21 వ భవనాల ప్రధాన ఇంజనీరుగా పదవి స్వీకారం చేశారు.

హంగరి మంత్రివర్గ పునర్నిర్మాణం

కమ్యూనిస్టేతరులకు స్థానం ఉంటుంది

బుడాపెస్టు, డిసెంబరు 26: కొద్దిరోజుల్లో హంగరీ మంత్రివర్గాన్ని పునర్నిర్మిస్తారనీ, ఈమార్పు కమ్యూనిస్టేతర రాజకీయ పక్షాలవారికి స్థానం ఇస్తారనీ, అధికారి ఒకరు తెల్పుతున్నారు.

రాజకీయ, పరిపాలనా సంస్కరణలకు ప్రభుత్వం ఒక కార్యక్రమం తయారుచేసిందనీ, దానిని మంత్రులందరూ పరిశీలించగానే ఇతర పార్టీల వారికి తెలియపరచగలరనీ చెప్పారు.

హంగరీలో కమ్యూనిస్టుపార్టీ కాకున్నా రైతు యోజనాసులపక్షం, కార్మికుల పక్షం, సోషల్ డెమోక్రటిక్ పక్షం ముఖ్యమైనవి.

నిన్న రాత్రి హంగరీనుంచి ఆస్ట్రియాకు 759 మంది శరణార్థులు చేరారు.

ప్రపంచ బాంకు అప్పు ఇవ్వదు

వాషింగ్టన్, డిసెంబరు 26: హంగరీకి ప్రపంచ బాంకు ఋణం ఇచ్చే అవకాశం లేదని బాంకు అధ్యక్షులు ప్రకటించారు.

రైల్వే శాఖలో విశేష నష్టం

ఆడిట్ నివేదికలో కారణాల వివరణ

న్యూఢిల్లీ, డిశంబరు 27: స్టేషన్‌లలో సామానుల విషయంలో సరిగ్గా పనిచేయకపోవడంచేత, కాబిన్ ఉద్యోగుల స్థాయిని సరిగ్గా నిర్ణయించక అధికమైన జీతాలను చెల్లిస్తూ వచ్చినందువల్ల, సరుకు సరఫరా విషయంలో తక్కువ రేటుకు పనిచేస్తామని వచ్చిన కాంట్రాక్టులను ఆమోదించనందువల్ల, సరియైన రేవులను ఏర్పాటుచేయక ఆలస్యం చేసినందువల్ల, పనికిమాలిన సరుకును కొన్నందువల్ల, 1956 లో రైల్వేశాఖ బాగా నష్టానికి గురికావలసి వచ్చిందని ఆడిట్ నివేదికలో వుంది.

మీటర్‌గేజి రైలుపెట్టెలు

1952 నుంచి 1956 జాతీయ రైల్వే బోర్డువారు తీరంచేసూవచ్చిన మీటర్‌గేజి రైలుపెట్టెలు తగిన తూకంకల్గినవి కాకపోవడంవల్ల వాటి నిపరియోగ తూకం కలిగివచేసేందుకు మళ్ళీ ధరాన్ని వ్యయంచేయవలసివస్తున్నందువల్ల రైల్వేశాఖకు 6 లక్షల రూపాయలు పైగా నష్టంవస్తున్నట్లుగూడా వీరు ఇందులో పేర్కొన్నారు.

18360 దోపాలు 34½ లక్షల నష్టం

ప్రధానమైన ఈ రైల్వేశాఖ యాజమాన్యంలో మరో 18360 దోపాలు కూడా జరిగాయి. ఈ దోపాలవల్ల 3440541 రూపాయల నష్టం వచ్చింది.

ఉత్తరరైల్వేలో ఉద్యోగుల స్థాయిని సరిగ్గానిర్ణయించక అధికమైన జీతాలను చెల్లించడంతో రు 88000 దాకా నష్టంవచ్చింది. ఈ స్థాయిల విషయంలో ఒకసారి ఒక హెచ్చరిక కూడా చేయడం జరిగింది. అయినా జీతాల చెల్లింపులో మార్పేమీ లేదు. ఆతర్వాత 45000 రూపాయలదాకా చెల్లించారు.

తప్పెవరిదో తేలలేదు

ఆ అదనంగా ఇచ్చినడబ్బును తిరిగి రాబట్టేందుకు ప్రయత్నించనేమీ జరగలేదు. ఇంకా ఈ తప్పుఎవరిదో కూడా నిర్ణయంకాలేదు. ఇంతమొత్తాన్ని 125 మంది ఉద్యోగులకు చెల్లించారు.

ఇటలీలో కొన్నిసామాన్లు

తూర్పు రైల్వేవారు ఇటలీలో కొన్నిసామానులు కొన్నారు అనిపరిగ్గా లేదు. దానితో రైల్వేశాఖకు 128175 రూపాయలు నష్టంవచ్చింది.

ఢిల్లీ, సెరాయ్, రోహల్లా సేవన్‌లలో మాతిహూలిని కాంట్రాక్టరు నూచించివున్న విధంగా తగ్గించనందువల్ల 1954 నుంచి సాలుకు 80 వేల చొప్పున రైల్వేశాఖ నష్టపడింది.

సీలాంగ్, డిసెంబరు 26: నాగా ప్రాంతంలో తిరుగుబాటుదార్లు నాయకులలో ముఖ్యుడైన ఒకనిని అధికారులు అరెస్టు చేసినట్లు కోహిమా నుంచి వార్త వచ్చింది. అతడిపేరు ఇంకా తెలియలేదు.

వాషింగ్టన్‌లో భారత రాయబార కార్యాలయంలో జరిగిన సత్కారసభలో ప్రసంగిస్తున్న శ్రీ నెహ్రూ, శ్రీమతి ఇందిరాగాంధి.



మహబూబ్ నగరం రైలుప్రమాదం విచారణ:

అప్పనపల్లి వంతెనపై 25-30 మైళ్ల వేగంతో బండి నడిచింది

అంతక్రితం వేగనియమం ఉన్న సంగతి తెలుసుననీ డ్రైవరు సాక్ష్యం

జడ్జర్లస్టేషన్ మాస్టరు అరాత్రి హెచ్చరిక చీటి ఇవ్వలేదని ఫైర్‌మన్ వాజ్మూలం

హైదరాబాదు, డిశంబరు 26: అప్పనపల్లి వంతెనపై ప్రమాదం జరిగిన రోజున గంటకు 25 నుండి 30 మైళ్ల వేగంతో రైలును నడిపాననీ, అంతకు పదిరోజుల క్రితం గంటకు పదిమైళ్ల వేగానికి మించి రైలును నడపరాదన్న నిర్బంధం ఉన్నదనీ, ఈ నిర్బంధానికి కారణం తెలిసిఉంటే మహబూబ్ నగరం రైలుప్రమాద విచారణ సంఘం ఎదుట డ్రైవరు యూనస్ సాక్ష్యం ఇచ్చాడు.

ఈ వంతెనపై పరిమిత వేగంతో నడవాలన్న ఉత్తర్వు ప్రమాదం నాటికి నెలరోజులుగా ఉన్నదనీ, కాని జడచర్ల స్టేషనుమాస్టరు పరిమిత వేగ సూచన పత్రం ఈయనందువల్ల ఆ రోజున రైలును మామూలుగా నడపడం జరిగిందనీ ఫైర్‌మన్ నరసింహం తెలిపాడు.

గత సెప్టెంబరు మొదటివేది రాత్రి సికింద్రాబాదు - డ్రోణాచలం మార్గములో జడచర, మహబూబ్ నగరాల మధ్య జరిగిన రైలుప్రమాదంపై కేంద్ర ప్రభుత్వం నియమించిన న్యాయమూర్తి సుందర్ లాల్ త్రికంలాల్ దేశాయ్ ఈ రోజున ఆంధ్రప్రదేశ్ హైకోర్టు భవనంలో విచారణ ప్రారంభించారు. ఈ రైలు ప్రమాదంలో 121 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం పాఠకులకు తెలిసినదే. భారత రైల్వేశాఖ మాజీ చీఫ్ ఇంజనీరు శ్రీ యస్. కె. మిత్రా, కేంద్ర జలవిద్యుచ్ఛక్తి సంఘ సభ్యుడు డాక్టర్ కె. యల్. రావు ఈ విచారణలో ఎసెసర్లుగా వ్యవహరిస్తున్నారు.

ఇదివరకటి సాక్ష్యాలు

ఇదివరలో రైల్వే ఇన్‌స్పెక్టరు శ్రీ సులే విచారణలో ఇచ్చిన సాక్ష్యాలను ఈ సంఘం ఎదుట ఇచ్చిన సాక్ష్యాలుగ పరిగణిస్తానని, ఇదివరలోనే ఇచ్చిన సాక్ష్యాలకు తోడుగా ఎవరయినా సాక్ష్యం ఈయవచ్చునని, ఈ విచారణకు సంబంధించి ఎవరయినా సాక్ష్యం చెప్పవచ్చునని శ్రీ దేశాయ్ స్పష్టం చేశారు. ఈ విషయమై రైల్వే ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన నివేదికను, ఇతర సాక్ష్యాలను పరిశీలించి ఈ ప్రమాదానికి గల కారణాలపై తమ నిర్ణయాలను తెలియజేస్తామని ఆయన తెలిపారు.

డ్రైవరు సాక్ష్యం

ఈ ప్రమాదానికి గురైన రైలును నడిపిన డ్రైవరు యూనస్, మొదటి ఫైర్‌మన్ నరసింహం, రెండవ ఫైర్‌మన్ పత్తయ్య ఈ రోజు ఉదయం సాక్ష్యం ఇచ్చారు.

మొదట డ్రైవరు సాక్ష్యం ఇచ్చాడు. ఇదివరలో ఇతడు రైల్వే ఇన్‌స్పెక్టరు వద్ద ఇచ్చిన సాక్ష్యాన్ని చదివి వినిపించారు.

ఇదివరలో ఇచ్చిన సాక్ష్యాన్ని మార్చడానికిగాని దానికి చేర్చడానికిగాని ఏమీ లేదని ఒక ప్రశ్నకు యూనస్ సమాధానం చెప్పాడు.

అతడు ఇలా తెలిపాడు. "జడచర్ల చేరేసరికి రాత్రి 12 గం. 22 నిముషాలైంది. అక్కడనుండి 12.24 గంటలకు బయలుదేరాను. కూలీల నివాస కేంద్రం వద్ద ఆపిరిని కట్టివేశాను. అప్పనపల్లి లెవెల్ క్రాసింగ్ వరకూ రైలును దిగకుండా నడిపాను. అక్కడనుండి బండిని ఎగుడుగా నడపవలసి ఉన్నందువల్ల రెగ్యులేటర్‌ను తెరచాను.

ఒక పెద్ద కుదుపు

"వంతెనపై రైలు ప్రవేశించగానే, ఒక్కసారిగా ఓ పెద్ద కుదుపు కలిగింది. తక్షణమే ఆపిరిని నిలిపివేశాను. ఇద్దరు ఫైర్‌మన్స్ పక్కన పిలవడం విని పించింది. కాని వారిని చూడలేకపోయాను."

ఇంజన్‌లో కుత్తుక లోతు నీరు

"పై సంఘటన జరిగిందో, లేదో ఇంజన్‌లోనికి నీరు ప్రవేశించింది. అప్పుడు నేను ఆపిరి రెగ్యులేటర్‌ను, ఇనుప ఊదను గట్టిగా పట్టుకొన్నాను. అలా ఉండగానే కుత్తుక లోతు నీరు ప్రవేశించింది. ఆ నీటిలో అలా ఓ గంటసేపు నిలబడ్డాను. ఈ వ్యవధిలో నీరు తగ్గడం ప్రారంభించింది. అప్పుడు నెమ్మదిగా కిటికీ ద్వారా ఇంజన్ పైపైకి ఎక్కాను. అక్కడ ఫైర్‌మన్స్ ఇద్దరూ ఓ ప్రయాణికుడూ కూడ్చున్నారు. ఫుట్‌బోర్డు ప్రమాణంవరకు నీరు తగ్గాక, మేంవలుగురమూ ఇంజన్‌లోనికిదిగాం. తెల్లవారుఝామున వాలుగువరకూ అక్కడే కూర్చున్నాం. ఆసమయానికి మహబూబ్ నగరం వైపునుంచి ఒకకూలీ ఒక కాపలాదారూ వచ్చి, ఇంజన్ నుంచి క్రిందకు దిగడానికి మాకు సహాయం చేశారు."

24 గంటల విశ్రాంతి

"ఈ ప్రమాదం జరిగినరోజున పనిలోనికి వెళ్లేముందు 24 గంటలవిశ్రాంతి తీసికొన్నాను. నేను కండక్టరుడు ఉపయోగించడం లేదు. ఈ సంవత్సరం జూలైలో వైద్యపరీక్ష చేయించుకున్నాను. మోటర్ గేజ్ మార్గంలో వాలుగు సంవత్సరాలుగా డ్రైవరు ఉద్యోగం చేస్తున్నాను. ప్రమాదానికి లోనైన రైలు ఇంజను మంచి పరిస్థితిలోనే ఉంది. బ్రేక్స్ కూడా బాగానే పనిచేస్తున్నాయి. ఈ ప్రమాదం జరగడానికి పదిరోజుల ముందు నేను ఈ మార్గంలో రైలు నడిపాను. ఇంజన్ మంచి రైలు బాగానే నెలుగుతోంది. దీని కాంతి ప్రసారంకూడా మామూలుగానే ఉంది. ఒక లెవెల్‌క్రాస్ స్తంభాన్ని, మరికొంత దూరాన్ని చూడగలిగాను. ఆ సమయంలో ఓదూదిరిగా వాన కురుస్తోంది. అంతా చీకటిమయంగాఉంది. ఐతే ఇంజన్ లైటుమాత్రం బాగానే వెలుగుతోంది. జడచర్లనుండి రైలు బయలుదేరినప్పుడు వాక్యుంగేజ్ 22 అంగుళాలు చూపిస్తోంది. ఈ రైలుకు మొత్తం పదిపెట్టెలున్నాయి. 'బైపి' తరగతి ఇంజన్‌లకు 'స్టీంచెక్' ఉండదు. ప్రమాదం జరిగిన సమయంలో రైలు గంటకు 25 నుండి 30 మైళ్ళ వరకూ వేగంతో నడుస్తోంది.

ఇంజన్‌కు స్పీడ్ మీటరు ఉందిగాని పనిచేయడంలేదు."

వంతెనను దాటుతున్నాం అనే అనుకొన్నాను

"ఇంజన్ పల్లానికిదిగి, ఎత్తుకు ఎక్కుతోందనిఅనుకొన్నాను. అంతా ఒచిటికె ప్రమాణకాలంలో జరిగిపోయింది. వంతెనను దాటుతున్నామనే అనుకొన్నాను. అసలు ఏం జరిగిందో చెప్పలేను. ప్రమాదం

(5 వ పేజీ 1 కాలం చూడుము)

హోలీకి గడువు

ప్రభుత్వ హెచ్చరిక

హైదరాబాదు, డిసెంబరు 27: హోలీ ధనాన్ని యీ సెలాఖరులోగా భారత ద్రవ్యం లోనికి మార్చుకోవాలని, ఆ తరువాతి ప్రభుత్వ బ్యాంకుపద్దుగాని ఇతర ఖజానాలపద్దుగాని మార్చిడి సాధ్యపడదని ప్రభుత్వం ఒక హెచ్చరిక చేసింది.

హంగరీలో కమ్యూనిస్టుల వేట

ఉద్యోగాలనుండి వందలాది బర్తరఫ్

పారిస్, డిసెంబరు 26: హంగరీలో విప్లవ ప్రతికూలురు 'స్టాలినిస్టులకోసం' అనే మిషతో కమ్యూనిస్టు వేట ప్రారంభించారని, హంగరీ ప్రభుత్వ పత్రిక తెలుపుతోంది.

ఒక్క రోజులో ఒకే జిల్లాలో 200 మంది కమ్యూనిస్టులను కర్మాగారాలనుంచి బర్తరఫ్ చేశారట. కానీ నిజంగా ఈ 200 మందిలో రహస్య పోలీసు బలపర్చినవారు బహుకొద్దిమందే ఉన్నారట.

ఇటువంటి కమ్యూనిస్టువేటను ప్రభుత్వము సహించదని ఈ పత్రిక హెచ్చరించింది.

రైల్వేకు డబ్బు చాలదు

ప్రణాళిక కష్టమని అలగేశన్ వెల్లడి

రామేశ్వరం, డిసెంబరు 27: రైల్వే రవాణా వృద్ధి కార్యక్రమాలకు ద్వితీయ ప్రణాళిక అదనపు వ్యయానికి ధనం ఏర్పాటుచేస్తేకాని, ప్రణాళికలో నిర్ణయించిన కార్యక్రమం పూర్తికాదని, కేంద్ర రైల్వే ఉపమంత్రి శ్రీ ఓ. వి. అలగేశన్ భారతీయ రవాణా వినియోగదార్ల సభ ప్రారంభోత్సవంలో అన్నారు.

ద్వితీయ ప్రణాళికలో రైల్వే కార్యక్రమాలకు మొదట కేటాయించిన రు 1480 కోట్ల మొత్తాన్ని రు 1125 కోట్లకు తగ్గించడం, 1961 కి పాలీనా రైల్వే రవాణాకు 4 కోట్ల 70 లక్షల టన్నులే పెరుగుతుంది అన్నారు. అంటే ఇంకా కోటీ 80 లక్షల టన్నులు రవాణా కొరకై పోతుంది. వస్తూత్పత్తి పెరుగుదల లెక్కలోకి తీసుకుంటే ఈ లోటు 2½ కోట్ల టన్నులకు పెరుగుతుంది. పైగా ధరలు పెరుగుతాయి.

అందువల్ల రైల్వేల ఖర్చుని ప్రణాళికలో కనీసం నూరుకోట్ల రూపాయలు పెంచడం అవసరం అని శ్రీ అలగేశన్ అన్నారు.

రవాణాల ఇబ్బంది విచారణకు సంఘం

రవాణాఇబ్బంది తీర్చడం కోసం, జలమార్గాల రవాణా అభివృద్ధికోసం ఒక విచారణ సంఘాన్ని నియమిస్తుందని శ్రీ అలగేశన్ తెలియజేశారు.

మూడో తరగతి పెట్టెలలో నిద్రపోకర్యానికి మూడు బల్లలవద్దికి జాగుంధ లేదని విమర్శ వచ్చినందువల్ల, మూర్చోడానికి పడుకోడానికి కూడా పడుపాయం ఉండేలా రెండేబల్లల పద్ధతిని ప్రవేశపెట్టగలరని చెప్పారు.

పాకిస్తాన్ స్నేహం సంపాదించాను

చైనాప్రధాని ప్రకటన

లాహోర్, డిసెంబరు 28: "పాకిస్తాన్‌తో స్నేహం సంపాదించడంకోసం వచ్చాను" అని చైనాప్రధాని శ్రీ చౌ ఎన్ లై పశ్చిమ పాకిస్తాన్ గవర్నరు శ్రీ సర్దానీ ఇచ్చిన విందులో అన్నారు.

జ్ఞానం ఆర్జించాలని కూడా శ్రీ చౌ వచ్చారట. అది కూడా కొంత ఆర్జించారట.

ప్రపంచ శాంతిని, ముఖ్యంగా ఆసియాలో శాంతిని సంరక్షించడానికి చైనా పాకిస్తాన్‌లు సహకరించడం అవసరం అని శ్రీ చౌ పురసభ్యులతో అన్నారు. ఈ సహకారానికి పంచశీల సూత్రాలు ఆధారం అన్నారు.

చౌ జోర్డ్యానికి విజ్ఞప్తి

లాహోర్, డిసెంబరు 27: ఆసియాలో శాంతిభద్రతలకు ఆటంకమైన కాశ్మీరు సమస్యను పరిష్కరించడానికి చైనా ప్రధాని శ్రీ చౌను వారి పరపతి వినియోగించాలని విజ్ఞప్తిచేస్తూ 'కాశ్మీరు విమోచనోద్యమ సంఘం' శ్రీ చౌకు విజ్ఞప్తిపత్రం అందచేసింది.

హ్యూన్‌త్యాంగ్ అవశేషాలు

భారత్‌కు లాహా బహూకరిస్తారు

న్యూఢిల్లీ, డిశం 26: పూర్వం భారతదేశం వచ్చి బౌద్ధవిద్య అభ్యసించిన చైనా పండితులు హ్యూన్‌త్యాంగ్ అవశేషాలను టిబెట్ రాజ్యాధిపతి దలైలామా భారత ప్రభుత్వానికి జనవరి 2 వ తేదీనలండాబద్ద బహూకరిస్తారు.

సూయజ్ మరమ్మతు

ఈజిప్టు అనుమతితో ప్రారంభం

బ్రిటిష్ నౌకల వినియోగం

సయిద్ రేవు, డిశంబరు 26: సూయజ్ కాలువ మరమ్మతు పని ఇవాళ ప్రారంభమయిందని, ఈజిప్షియన్ సూయజ్ సంస్థ మేనేజరు శ్రీ మహమద్ యూనస్ ప్రకటించారు.

మరమ్మతు పని ఇస్మైలియా వద్ద, సూయజ్ రేవువద్ద ప్రారంభమయింది.

మరమ్మతు పనిలో రెండు బ్రిటిష్ నౌకలు ఒక ఫ్రెంచినౌక, నాలుగు జర్మన్ నౌకలను వినియోగించడానికి కంట్రాక్టుపై సంతకాలు జరగాయని సమితి తిరపున మరమ్మతుపనికి అధ్యక్షత వహించిన లెఫ్టినెంట్ జనరల్ రేమండ్ వీలర్ ప్రకటించారు.

సయిద్ రేవులో మరమ్మతు పనికి సిద్ధంగా ఉన్న ఇతర బ్రిటిష్ నౌకలను ఏంచేస్తారో శ్రీ వీలర్ తెలపలేదు.

ఇవాళ కాలువలో ప్రేలుడు గనులు వెతికి తీసివేసేపని జరుగుతున్నదని శ్రీ వీలర్ చెప్పాడు.

సమితితో ఈజిప్టు ఒప్పందం

కైరో, డిశం 26: సూయజ్ కాలువ మరమ్మతు కార్యక్రమంపై సమితి కార్యదర్శి శ్రీ హామర్‌షెల్డ్‌తో ఈజిప్టు ప్రభుత్వం ఒప్పందానికి వచ్చినదని ఇక్కడి ఈజిప్షియన్ అధికారులు, న్యాయాధికారులతో సమితి అధికారులు కూడా ప్రకటించారు.

మరమ్మతుపని జరపకా జాగుంధ నియ్యకపోతేనేమని అమెరికా ప్రతినిధి అధ్యక్షుడు శ్రీ వాసర్‌కు విజ్ఞప్తి చేసిందని వాషింగ్టన్‌లో అమెరికా విదేశాంగశాఖ సహకార అధికారి శ్రీ లింకన్ వైట్ తెల్పియపరిచారు.

గాజాప్రాంతంనుంచి కూడా ఇజ్రాయేలు తొలిపోయేవరకూ సూయజ్ మరమ్మతుకు ఈజిప్టు పన్నులు తీసుకోవడంలేదనే వార్త నిజంకాకపోవచ్చునని శ్రీ వైట్ విలేకరుల ప్రశ్నకు జవాబిచ్చారు.

దాడికి గురైనవారికి నష్టపరిహారం

కైరో, డిశంబరు 26: ఈజిప్టు పై బ్రిటన్, ఫ్రాన్స్, ఇజ్రాయేలు దురాక్రమణవల్ల నష్టాలకు గురైనవారికి పరిహారం ఎంతెంత ఇవ్వవలసి ఉంటుందో అందజాలు చెయ్యడానికి ఈజిప్టు ప్రభుత్వం 16 సంఘాలను నియమించింది.

సయిద్ నగరంలో ఆస్ట్రేలియా న్యూజిలాండ్ సైనికులప్రవృత్తిచిహ్నంగా ఇదివరలో ఉన్న పెద్దకంచు ప్రతిమను ధ్వంసం చెయ్యడానికి ప్రజలు ప్రయత్నించారు. కాని గుర్రంతోక మాత్రం విరిగింది.

రేపు డైనమైట్ పెట్టి ఈ ప్రతిమను ధ్వంసం చేస్తారట.

కృష్ణమీనన్ ప్రయాణం

లండన్, డిశంబరు 26: ఈజిప్టుతో అధ్యక్షుడు శ్రీ వాసర్‌తో చర్చలకోసం భారత మంత్రి శ్రీ కృష్ణమీనన్ ఇవాళ విమానంలో బయలుదేరి వెళ్లారు. శ్రీ మీనన్ కెయిరోమీదుగా కైరో వెడుతున్నారు.

ప్రధాని శ్రీ నెహ్రూ భారతప్రభుత్వం తరపున అవశేషాలను స్వీకరిస్తారు.

ఈ బహూకరణ మహోత్సవానికి చైనా ప్రధాని శ్రీ చౌ ఎన్ లై కూడా వస్తారు.

దలైలామా, పంచన్‌లామాలు పరివారంతోనే సహా, బుద్ధభగవానుని జన్మస్థలమైన లుంబిని దర్శించి ఇవాళ అక్కడనుంచి ప్రత్యేక రైలులో కాశీ బయలుదేరారు.



ప్రకటన

గుంటూరుజిల్లా దుగ్గిరాలగ్రామంలో ఆంధ్రపత్రిక, సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యత పై విక్రయించుకొనుటకు శ్రీ జంపా రామ మోహనరావుగారిని మా న్యూస్ వెండరుగ నియమించియుంటిమి.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

విజయవాడ మునిసిపాలిటి

కావలెను

విజయవాడ మునిసిపాలిటి ఇంజనీరింగ్ సెక్షన్‌లో తగిన అర్హతలుగల ఒక డాఫ్ట్‌మన్ తాత్కాలికముగా నియమింపబడుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతమిస్కేలు రు 70-5-115 దరఖాస్తులు కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుగార్కి 10-1-57 తేదీన లేక ఆలోపుగా చేరునట్లు పంపవలెను. అభ్యర్థులు జి. ఓ. నెం 2485. ఎల్. ఎ. తేది 20-8-1948 పత్రము కొబడిన విధముగా-యోగ్యతలు కలిగియుండవలెను. వై. గురురెడ్డి, కమిషనర్ & స్పెషల్ ఆఫీసరు. విజయవాడ, 24-12-56.

లక్షలాది ప్రజలు వాడునది!

గుణమునకు-సరసవలకు

జామా ఆయిల్ అమర్‌కోస్ ఆనలు గ్రూప్ కోసం బార్డర్ ఉత్పత్తులకు బలమునకు



జామా ఆయిల్ & పౌడర్ జలుబుకు, దగ్గుకు తలనొప్పులకు

అమరచంద్ కంపెనీ

అతిమూత్ర వ్యాధి

నెమ్మదించును

మూత్రంలో చక్కెరపోవటం అతిమూత్ర వ్యాధి (DIABETES) అంటారు. ఇది చాలా ఉపద్రవకరమైన వ్యాధి అంటే, దీని వలన అకస్మాత్తుగా ఆరోగ్యాలోపమై మృత్యువుకు ఆహ్వానమౌతుంటారు. శుద్ధిలో లక్షణాలలో ముఖ్యమైనవి ఎక్కువగా దాహం, ఆకలి, తరచుగా చక్కెరకారగాని, లేక చక్కెరలేకుండగాని మూత్రం జయిలా వెడలటము, దురద మొదలైనవి. వీనన్ కారమ్ అనేక వందపుర్వదములు పరిశోధనల ఫలితంగా తయారు చేయబడింది. దీన్ని వాడటంవల్ల వేసవి వేడి మండిపోవుట్టుమువలనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవవేళ మూడవ రోజు మూత్రంలోచక్కెర తగ్గింది. ఆరోగ్యకర పరిస్థితులకూడా విజారిస్తుంది. మూడురోజుల వాడకానికి మీకు బాగా తేలిక ఇస్తుంది. దీనికి వ్యత్యాసంలేదు. ఇన్‌జెక్షన్ అవసరం లేదు. పెద్దలకు గల ఇంగ్లీషు పత్రపత్రాలకి ప్రాయండి. ఉచితంగా పంపెదము.

ఈ పత్రిక ఐదు ఖరీదు రు. 6-12-0 అ.

ప్యాకింగు పోస్టేజి ఉచితము.

Venus Research Laboratory (A.P.) P. O. Box No. 587, Calcutta

ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్ సభ్యులు

హైదరాబాదు, డిసెంబరు 26: ఆంధ్ర విశ్వవిద్యాలయం సిండికేట్‌కు సెనేట్ నుంచి శ్రీయుతులు ఎం. రంగయ్య అప్పారావు, పి. నరసింహారావు, ఎల్. సుబ్బారావు, ఎన్. రామభద్రరాజు, ఎస్. గులాబీరావు ఎన్నికయ్యారు.

సిండికేట్‌కి అకడమిక్ కౌన్సిల్ నుంచి శ్రీయుతులు జగన్నాథరెడ్డి, డా॥ వారాయణ, డా॥ వి. వి. ఎల్. రావు ఎన్నికయ్యారు.

హైదరాబాదులో సాహిత్యగోష్ఠి

హైదరాబాదు, డిసెంబరు 24: నవ్యసాహితీసమితి వేమనాంధ్ర భాషా నిలయాల అధ్యర్యాన శ్రీ కపిల కాశీపతి అధ్యక్షతన నిన్న సాహిత్యగోష్ఠి జరిగింది. ప్రచారశాఖ సంయుక్త డైరెక్టరు నేటి కవితను గురించి మాట్లాడుతూ ఆధునిక కాలంలో శ్రీ తిరుపతి వెంకటేశ్వర్లు కవిత్వాన్ని వుద్ధరించిన వారిని చెప్పారు. ఆధునికకవులు బహువుదా తిత్తిను చూపుతూ వ్రాశారని శ్రీ కురుగంటి అన్నారు.

సీతారామయ్య స్వాగత మిచ్చారు. శ్రీ రామమూర్తి (శ్రీ వెలూరి సహానందం సాహిత్యాన్ని గురించి మాట్లాడారు. శ్రీ కాశీపతి కవితకు సామ్యదృష్టి అవసరమన్నారు.

శ్రీ కుందుర్తి ఆంజనేయులు, శ్రీ బోయి భీమన్న, కవితా గానం చేశారు.

జంగారెడ్డిగూడెంలో స్టేట్ బ్యాంకు

జంగారెడ్డిగూడెం, డిసెంబరు 24: ఇటీవల గ్రామంలో నెలకొల్పిన స్టేట్ బ్యాంకు కార్యాలయానికి జిల్లాకలెక్టరు శ్రీ ఎం. ఆర్. పాయ్ ప్రారంభోత్సవం జరిపారు.

పొగాకు వర్తకులసంఘం తరపున అధ్యక్షుడు శ్రీ ఎం. చిన విశ్వనాథం కలెక్టరుకి, ఎలూరు స్టేట్ బ్యాంకు ఏజంటుకి స్వాగతంచెప్పి పూలహారాలు వేశారు.

అనంతరం సివిలుమందిరంలో ఆల్పాహారవిందు జరిగింది.

నూతనబ్యాంకు ఏలూరు బ్యాంకుకి సబ్-ఆఫీసుగా ఉండేట్టు ఏర్పాటు చేశారు.

కావలెను

ఈ క్రింది స్థలములలో ఆంధ్రపత్రిక' సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు స్కూల్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
నిడదవోలు	పశ్చిమగోదావరి
చీపురుపల్లి	విశాఖ
రాజాం	,,
కరిరి	అనంతపురం

మేనేజరు, ఆంధ్రపత్రిక.

నోటీసు

రెసిడెంటు మేజిస్ట్రేటుపదవికి జనరల్ రెయిస్టు వర్కింగ్ అర్హత కలవారివద్దనుండి, 29.12.56 బా॥ 4 గంటలలోగా చేరేటట్లుగా దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతం రు. 50.2-95, కరువు భత్యము, యింటి అద్దె యివ్వబడును. పోస్ట్ పర్మనెంటు పోస్టయి యున్నది.

ఎస్. ఏ. సుందరరాజ్,
మ్యునిసిపల్ హెల్తు ఆఫీసర్.
మ్యునిసిపల్ ఆఫీసు, ఎలూరు 12-12.56.

దక్షిణ రైల్వే

టెండరు నోటీసు

డివిజనల్ సూపరింటెండెంటు దక్షిణరైల్వే, విజయవాడవారు క్రింద వివరించిన పనులకు సీలువేసిన పర్సెంటేజి షెడ్యూలు టెండర్లు 1957 జనవరి 14 వ తేదీ మధ్యాహ్నము 12 గం॥కు మించకుండా బాలులచేయగోరుచున్నారు.

పనుల నెంబరు.	పని పేరు.	కంట్రాక్టు మొత్తము రూపాయలు విలువ.	నెల్లించవలసిన బయానా మొత్తము.
1.	బెజవాడ-క్లాస్ IV స్టాఫ్ క్వార్టర్లు 194 యూనిట్లు అభివృద్ధి పర్చుట.	రు. 59,300/-	రు. 2,965/-
2.	నర్సరావుపేట-సుడ్సు పెద్దు పెద్దుకు యిప్పుడు వున్న జసిప షీట్ గోడలకు బదులుగా మేసవరీగోడ కట్టుట-పాసింజర్ అప్రోచ్‌రోడ్డు కాంక్రీట్ చేయుట.	రు. 24,317/-	రు. 1,216/-
3.	మంచిలి - రెయిన్ హోట్లును ప్లాగ్ స్టేషన్‌గా మార్చుట (ఇతరనిల్వపన్లు)	రు. 19,958/-	రు. 998/-

టెండర్లు నిర్ణీతఫారములలో పంపవలెను. డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్సు బ్రాంచి) దక్షిణ రైల్వే, బెజవాడ వారి ఆఫీసునుండి, ఫారము ఒకటికి రు.10/- (రూపాయిలు పదిమాత్రము) చీఫ్ క్యాషియర్, దక్షిణరైల్వే, మద్రాస్-3. లేదా దక్షిణరైల్వే మీద యే స్టేషనుమాస్టరుకి గాని చెల్లించి పొందిన రశీదు దాఖలుచేసి ఫారములు పొందవచ్చును. ఏ పరిస్థితులలోనూ టెండరు ఫారములకు ఇతరులకు మార్చరూడదు. ఏ పరిస్థితులలోను దీనికి చెల్లించిన డబ్బు వాపసు చేయబడదు.

టెండరు ఫారములు 1957 జనవరి 5 వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకే జారీచేయబడును.

పైన తెలిపిన ప్రకారం బయానాసొమ్ము ముందుగా చీఫ్ క్యాషియర్, మద్రాసు-3 వారికి, 1957 జనవరి 9 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు మించకుండా చెల్లించి, ఆ రశీదు టెండరుకు జతపరిచి పంపవలెను. టెండరుకు జతపరిచి చెప్పుగాని, లేదా డిమాండు డ్రాఫ్టుగాని పంపకూడదు. టెండర్లు పెట్టేవారు తమ టెండర్లకు ఇన్‌కంటాక్సు చెల్లించిపొందిన రశీదును జతపరిచి పంపవలెను.

డివిజనల్ సూపరింటెండెంటు బెజవాడవారి ఆఫీసునందు 1957 జనవరి 14 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు టెండర్లు తెరవబడును.

ఏ కారణములు తెలుపకనే డివిజనల్ సూపరింటెండెంటు ఏదిగాని, లేక ప్రతి టెండరునుగాని, లేక అందులోని కొంత భాగాన్ని నిరాకరించు అధికారము కలిగియున్నారు. మరియు, తిప్పుట టెండరును, లేదా ఏదేని ఒక టెండరును, లేదా అందులోని భాగమును అంగీకరించు బాధ్యతకూడా వహింపరు.

రాష్ట్రవార్తలు

బందరు

శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి అధ్యక్షతన యీ నెల 20 వ జరిగిన సమావేశంలో పార్లమెంటులో శ్రీ రాధామోహన్ సన్యాసుల పేర్ల సమోదు పద్ధతి బిల్లుకు వ్యతిరేకత తెలిపారు. దీనివలన అధిక సంఖ్యాక ప్రజల హక్కులకు భంగం కలుగుతుందని, అభిప్రాయం వెలిబుచ్చారు. శ్రీ కె. ఆంజనేయశాస్త్రి, శ్రీ జె. సుబ్రహ్మణ్యశాస్త్రి, మాట్లాడారు.

సాంగవేద పాఠశాల కార్యవర్గం శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రి అధ్యక్షతన సమావేశమై పాఠశాలనుజనవరి 18వ సందర్శించవలసిందిగా సంస్కృత భాషా సంఘాన్ని కోరుతూ తీర్మానించారు.

జగ్గయ్యపేట

జగ్గయ్యపేట పట్టణ కాంగ్రెసు తాత్కాలిక సంఘసభ్యులు శ్రీ దొరిపల్లి లక్ష్మీపతినాయకు అధ్యక్షతన సమావేశమై, గ్రామ కాంగ్రెసు సంఘాన్ని పట్టణ కాంగ్రెసు సంఘంగా మార్పుచేసినందుకు ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసు సంఘానికి కృతజ్ఞత తెలుపుతూ తీర్మానించారు. హరిజనవాడలో గాంధీజీ శిలావిగ్రహం స్థాపించడానికి తగిన చర్యలు జరపడానికి సమావేశకర్తకు అధికారం ఇచ్చారు. సీతారాంపురంలోని బోర్డు ప్రాథమిక పాఠశాలకు భవనం నిర్మించేనిమిత్తం ఒక ఎకరం పోరంబోకు భూమి గ్రాంటు చేయమని కృష్ణాజిల్లా కలెక్టరును అభ్యర్థిస్తూ, భవనం నిర్మించేలోగా పాఠశాల అక్కడినుంచి ఎత్తివేయవద్దని జిల్లా బోర్డు ప్రత్యేకాధికారిని కోరుతూ సంఘసభ్యులు మరొక తీర్మానం చేశారు.

కొడవటిపూడి

ఈ గ్రామంలోకూడా ఈ18 వ తేదీన శ్రీ రామాంజి సూర్యనారాయణ అంబరు చరఖా పరిశ్రమాలయానికి ప్రారంభోత్సవం జరిపారు. పరిశ్రమాలయం నెలకొల్పడానికి శ్రీ బాపయ్య ఉచితంగా ఇల్లు ఇచ్చారు. శ్రీ రమణయ్య అధ్యక్షతన వహించారు. శ్రీ నరసింహారావు చరఖా ప్రదర్శించారు. ఈ పరిశ్రమాలయంలో 28 మందికి రెండు నెలల పర్యంతం శిక్షణ గరపుతారు.

మందిరె

పెద్ద తుంబళం జాతీయ విస్తరణ ప్రణాళిక శాఖాధ్యర్యాన గ్రామ నాయకుల శిక్షణ శిబిరానికి శ్రీ వై. పిచ్చిరెడ్డి (ప్రత్యేక కలెక్టరు) ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు బి. జె. దొరైరాజు, వారాయణ అయ్యరు, ఎన్. సత్యనారాయణ గ్రామ నాయకుల విధులను గురించి మాట్లాడారు. శ్రీ శంకరరెడ్డి వందనా అర్పించారు.

యానాం

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ యస్. సుబ్బరాయన్ మదరాసులో జరుగనున్న విద్యావిషయిక గోష్ఠిలో ఉపన్యాసా లివ్వడానికి భారత ప్రభుత్వ కోరికపై మదరాసు వెడుతున్న సందర్భంలో హైస్కూలు ఉపాధ్యాయులు, వారిని సత్కరించారు. శ్రీ సుబ్బరాయన్ ప్రజ్ఞాపిశేషాల సుగ్గడిస్తూ శ్రీ వంకెత్తు వెంకటప్పాయినాయుడు ఉపన్యసించారు.

పామర్రు

ఈ నెల 21 వ తేదీని కళాప్రపూర్ణ వేదం వేంకటరాయశాస్త్రిగారి జయంత్యుత్సవము శ్రీ టి. విరాంజనేయులు అధ్యక్షతన జరిగినది. శ్రీ కోడూరు మల్లికార్జునరావు, శ్రీ టి. టి. రావు గారలు శ్రీ శాస్త్రిగారి అపారమైన భాషాసేవను కొనియాడుతూ ప్రసంగించారు.

మాచర్ల

కవి శ్రీ కె. సి. జానకు యిటీవల సన్మానం జరిగింది. శ్రీ సుర్రం మల్లయ్య అధ్యక్షత వహించారు. శ్రీ సుర్రం చెన్నారెడ్డి, శ్రీ జి. సత్యనారాయణ శర్మ, శ్రీ పులిబర్తి సుబ్రహ్మణ్యం, శ్రీ బసవలింగేశ్వర, ప్రభృతు లభిప్రసంగించారు. కవికి రు 116 సమర్పించారు.

తిరుచానూరు

ఈ నెల 20 వ తేదిన జరిగిన బహిరంగసభలో యువజన కాంగ్రెసు స్థాపించడం జరిగినది. ఈ క్రింది వారు కార్యనిర్వాహక వర్గానికి ఎన్నికైనారు: శ్రీయుతులు ఎం. జి. చారి-అధ్యక్షుడు. ఆర్. కె. నాయుడు-ఉపాధ్యక్షుడు. కె. పి. దొరస్వామిపిళ్ళై - కార్యదర్శి. అర్జున రెడ్డి-ఉపకార్యదర్శి. పి. వెంకటేశ్వరాచారి-కోశాధికారి.

రైతు కాంగ్రెసు సంస్థ కూడా స్థాపించడమైనది. ఈ క్రింద సూచించిన వారిని కార్యనిర్వాహకవర్గానికి ఎన్నుకొన్నారు: శ్రీయుతులు కరిపి కాళప్పరెడ్డి-అధ్యక్షుడు. ఎన్. చందంరెడ్డి-ఉపాధ్యక్షుడు. ఎన్. అర్జునరెడ్డి-కార్యదర్శి. ఎమ్. కృష్ణయ్య - ఉపకార్యదర్శి. శ్రీ వి. గంగాధరం, శ్రీ ఎన్. గంగిరెడ్డి, శ్రీ వి. కాళప్పరెడ్డి గారలతో ఒక ఉపసంఘం కూడా ఏర్పాటు చేయడం జరిగినది. (స్వ.వి.)

కె. మల్లవరం

ఈ గ్రామంలో ఈ 18 వ తేదీని అంబరు చరఖా పరిశ్రమాలయం ప్రారంభించే సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఎ. వి. రమణయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. వరసింహారావు చరఖా పడికే పద్ధతిచూపి, దాని ప్రయోజనం వివరించారు. ఈ పరిశ్రమాలయంలో 26 మందికి రెండు నెలలపాటు శిక్షణ గరపుతారు.

రాజమండ్రిలో పరిశ్రమలు

సహాయం లభిస్తుందని డైరెక్టరు హామీ

రాజమండ్రి, డిసెం 22: పరిశ్రమల శాఖాధికారి శ్రీ కోమర్రాజు ఈశ్వరచంద్ర విద్యాసాగర్ సంయుక్త డైరెక్టర్ శ్రీ ఎ. ఎస్. రాజుతో కలసి, గత రెండు రోజులుగా పట్టణంలో వివిధ పరిశ్రమలను సందర్శించి వాటి అభివృద్ధికి అవకాశాలనూ, మార్గాలనూ, పరిశీలించారు.

ప్రభుత్వ పరిశ్రమలయిన ఆంధ్రా కాగితపు మిలు, పింగాణీ కేంద్రం, జి. డి. ఎల్. సీమసున్నం, మొదలయినవి తియారు చేయుటంలో శిక్షణ యిస్తూ తియారుచేసే కేంద్రాలూ పరిశీలించి, వాటికి కావలసిన ముడిపదార్థాల సేకరణ పదుపాయాలు అయ్యే విలువలూ మొదలగు వివరాలు తెలుసుకున్నారు. తియారవుతున్న సరుకు విడుదల గురించి కూడా విచారించి, అభివృద్ధికి కావలసిన సహాయం వివరాలు ప్రశ్నించారు.

మిలు కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ మంచిరాజు చంద్రశేఖరం, కార్యదర్శి శ్రీ ఎ. వి. రమణయ్యతో కార్మికులకనీస అవసరాలు, పదుపాయాలు మిల్లు అభివృద్ధికి వారి సూచనలు చర్చించారు. కార్మికులకు కావలసిన పదుపాయాలు వెంటనే చేస్తామని హామీ యిచ్చారు. నిత్యయా వుండే చిన్న పనులను కంట్రాక్టు యిచ్చే పద్ధతి మానివేస్తామన్నారు. బోనసు ఆ దేశాలు రావడంలో ఆలస్యం గురించి ప్రశ్నించగా తాము చేసేది ఏమీ లేదనీ, ప్రభుత్వం వద్దనుంచి తగిన రాగానే ఆలస్యం లేకుండా బట్వాడా జరిగే యేర్పాటు తాము చేయుగలమని చెప్పారు. నిపుణులైన కార్మికులకు వేతనాల వృద్ధి విషయం త్వరలో నిర్ణయిస్తామన్నారు. స్థానికంగా కొన్ని వేలమందికి జీవనాధారంగావున్న 'అల్యూమినియం' పరిశ్రమను సందర్శించారు. ఆ పరిశ్రమను కుగల యిబ్బందుల గురించి శ్రీ సలుమూరి పోతిరాజు వారికి నివేదించారు.

రత్నం షేక్ కర్మాగారాన్ని పరిశీలించి, వారివద్ద రెండు ఫ్రాంకింగ్ కలాలు కొన్నారు. మరొక మేలురకం కలం తయారు చేయవలసినదిగా కోరారు.

స్వర్గీయ కందుకూరి వీరేశలింగం పంతులుగారు స్థాపించిన 'వితంతు శరణాలయం' సందర్శించి, అక్కడ ఆశ్రయితులైన స్త్రీలకు శిక్షణయిచ్చి, గృహపరిశ్రమగా వృత్తికల్పించేందుకు అనువైన చిన్నపరిశ్రమలు యేర్పాటు చేయాలని తమ సంకల్పమని శ్రీ విద్యాసాగర్ ఆంధ్ర పత్రిక ప్రతినిధితో చెప్పారు.

శ్రీ తెన్నేటి సత్యనారాయణ అధ్వర్యమున నిర్వహిస్తున్న 'ఛూర్పు గోదావరిజిల్లా పారిశ్రామిక వస్తుప్రదర్శన శాల'ను సందర్శించారు.

మూ విలేఖరితో మాట్లాడుతూ పట్టణంలోని 'మూసా'ల పరిశ్రమ యజమానులు తామెంత సంఘటితి సంస్థగా యేర్పడి, స్వయంగా గనులను నిర్వహిస్తూ, యీ పరిశ్రమలో ఉత్పత్తి వృద్ధిచేసుకుంటే, భవిష్యత్తులో ఎంతైనా అభివృద్ధికి అవకాశముంటుందన్నారు.

పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ పోతుల వీరభద్రరావు, కమీషనరు, మొదలగు స్థానికాధికారులతో కాగితపుమిలు మురుగు నీటిపాయదల మార్పు నుగురించి చర్చించారు.

సహకార చేనేతవస్త్ర అద్దక పరిశ్రమనూ, గిడ్డంగినీ చూశారు. (స్వ. వి.)

కోడుమూరులో స్త్రీజన అభ్యుదయ కార్యక్రమం

కోడుమూరు, డిసెంబరు 28: జాతీయ విస్తరణ కేంద్రం వారు కోడుమూరులో స్థాపించిన మహిళామండలి, పట్టుపని కేంద్రము, మహిళా వయోజన కేంద్రము, బాలికల సంఘాలకు ఈ నెల 20 వ తేదీని ప్రారంభోత్సవం జరిగినది. స్త్రీజనసంక్షేమమండలి సభ్యురాలు శ్రీమతి కె. కె. రెడ్డి ఆయా సంస్థలకు ప్రారంభోత్సవం జరిపారు. ఈ కేంద్రం అభివృద్ధి శాఖాధికారి శ్రీరామదాసు, సాంఘిక విద్యాశాఖాధికారిణి కుమారి పి. స్వరాజ్యకు మారి అమెకు స్వాగతం ఇచ్చారు. మహిళలలో చైతన్యం తెచ్చి రాజకీయంగా కూడా వారు ముందుకు రావడానికి మహిళా మండలులు గ్రామాలు అన్నిటితో స్థాపించవలసిన అవశ్యకత ఉన్నదని శ్రీమతి కె. కె. రెడ్డి చెప్పారు.

స్త్రీల అభివృద్ధికి శిక్షణించిన సౌకర్యాలు, వారు సక్రమంగా వినియోగించుకుని ముందుకు రావాలని శ్రీ రామదాసు చెప్పారు. బోర్డు ఉన్నత పాఠశాల ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎస్. ఎల్. ఎన్. శర్మ ప్రాచీన కాలంలో దేశంలో సమాజం స్త్రీకి ఇచ్చిన గౌరవం వివరిస్తూ, స్త్రీ జాతి తమ లోంటి గౌరవం తిరిగి పొందడానికి కృషి చేయాలని చెప్పారు. కుమారి స్వరాజ్య కుమారి వందన సమర్పణ చేశారు.

రమణమహర్షి జయంతి

ఒంగోలు, డిసెంబరు 24: శ్రీ రమణ మహర్షి జయంత్యుత్సవం శ్రీ భీమరాజు నరసింహారావు అధ్యక్షతన జరిగింది. వేదోక్తంగా ప్రార్థన, రుద్రాభిషేకం జరిగిన తరువాత శ్రీ చిల్లర్ల భవానిశంకరరావు ప్రసంగిస్తూ రమణమహర్షి జీవిత విశేషాలు వివరించారు. శ్రీయం యన్. కణేశ శర్మ 'ఆత్మవిద్య' గురించి మాట్లాడారు.

కడపజిల్లా ప్రణాళిక

అభివృద్ధి కార్యక్రమాల గోష్ఠిలో కొన్ని సూచనలు

కడప, డిసెంబరు 23: కడపజిల్లా ప్రణాళికారచన అభివృద్ధి కార్యక్రమాలగోష్ఠి క్రిందటి శనివారం సమాప్తమైనది. ఆఖరి రోజు సమావేశంలో ప్రసంగిస్తూ జిల్లాకలెక్టరు శ్రీ సయ్యద్ అహ్మద్ గోష్ఠిలో పాల్గొన్న వారిని అభినందిస్తూ వారు చేసిన సూచనలు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు తోడ్పడగలవని అన్నారు.

ప్రతి జాతీయవిస్తరణ ప్రణాళికా కేంద్రానికి ఒక అధికారి ఉండాలని, ప్రాథమిక వైద్యకేంద్రాలకు అనుబంధంగా సంచార వైద్యశాలలు ఏర్పాటు చేయాలని రిజిస్టర్ కానివారు వైద్యం చేయకుండా నిషేధించాలని, గ్రామసేవకులకు కుటీర పరిశ్రమలలో శిక్షణ గరపాలని, అభివృద్ధికేంద్రాల ఉద్యోగులకు విస్తరణ కార్యక్రమాలలో తగిన శిక్షణ ఇవ్వాలని గోష్ఠిలో సూచనలు జరిగినవి.

చిన్నభూములు, భూములు లేని కౌలుదారులు, వ్యవసాయ కార్మికులు, చేతిపనులవారి పరిస్థితులు అభివృద్ధి పరచి వారికి తోడ్పడడానికి గోష్ఠిలో ఒక సమగ్రమైన కార్యక్రమం సూచించారు. దాని ననుసరించి చిన్న భూస్వాములను సహకారసంఘాలలో చేర్చి, సమష్టి వ్యవసాయ క్షేత్రాలు ఏర్పరచడము, భూములు లేని కౌలుదార్లకు తోడ్పడేనిమిత్తం కౌలుదారుల రక్షణ చట్టం సత్వరమే అమలు పరచడము, వ్యవసాయ కార్మికులకు గాను కార్మిక సంఘాలు ఏర్పరచడము, చేతి వృత్తుల వారికి వడ్డీ లేకుండా బుణాలు ఇవ్వడము, చేయవలసి ఉంటుంది. సహకార సంస్థల ద్వారా భూమి సంస్కరణలు గురించిన ప్రచారం జరగాలని కూడా గోష్ఠిలో సూచించడమైనది. కౌలుదారుల వ్యవసాయ సహకార సంస్థల ద్వారా వ్యవసాయం సమష్టిగా జరిగితే బాగా ఉంటుందని సూచించారు.

ప్రతి జిల్లాకు ఒక పరిశోధనాలయం ప్రతి విస్తరణ కేంద్రంలోను ఒక ఎరువుల ఉత్పత్తి కేంద్రము కూడా అవశ్యకమని వారు సూచించారు.

ఉత్పత్తి పెంపొందించడానికి కౌలుదారులు, భూస్వాముల విక్రయము పరపతి సహకార సంఘాలు స్థాపించలనే సూచన కూడా జరిగినది.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసిన పంచాయతీబోర్డు వివరంలో ఆ యా ప్రణాళికలు అమలు పరచడానికిగాను ప్రభుత్వం పంచాయతీ ఒకటికి రెండువేల రూపాయలు సుంజారు చేయాలని సూచిస్తూ సమావేశం తీర్మానించినది.

గోష్ఠి సమాప్తమైన తరువాత వినోద ప్రదర్శనాలు జరిగినవి. జిల్లా ప్రణాళిక శాఖాధికారి శ్రీ ఎం. రాంసింగ్, ప్రచార శాఖాధికారి శ్రీ సి. రంగనాథం గోష్ఠి నిర్వహణకు తగు ఏర్పాటు చేశారు. (సం. వి.)

శ్రీ దాసరి లక్ష్మణ కవికి సన్మానం

జార్జుసూడా, డిసెంబరు 24: వర్ణన రత్నాకరాది గ్రంథములు రచించిన శ్రీ దాసరి లక్ష్మణ కవికి జార్జుసూడా గ్రామంలో యీ నెల 18 వ తేదిని ప్రవాసాంధ్రులు సన్మానం చేశారు. శ్రీ లక్ష్మణ కవి ఆ సందర్భంలో రామాయణ పాఠభేదములు గురించి ఉపన్యసించారు. తాము రచించిన "ఆంధ్ర వచన రామాయణం"లోని కొన్ని భాగాలు, మరి కొన్ని ఇతర రచనలలో కొన్ని భాగములు చదివి వినిపించారు.

శ్రీ డి. సి. రావు, శ్రీ పి. పాపారావు, శ్రీ ఎన్. కె. రావు, శ్రీ డి. నరసింహ భాగవతిర్ ప్రభృతి ప్రవాసాంధ్రులు సన్మాన సభలో పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మణ కవికి నూట పదారు రూపాయలు బహూకరించారు. శ్రీ పి. పాపారావు వందన సమర్పణ చేశారు.

ఒంగోలు న్యాయవాదుల సంఘం

ఒంగోలు, డిసెంబరు 28: పట్టణ న్యాయవాదుల సంఘం సభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై, ఈ దిగువవారిని వచ్చే సంవత్సరానికి కార్యనిర్వాహక వర్గానికి ఎన్నుకొన్నారు.

శ్రీ పి. బుద్ధప్పనాయుడు—అధ్యక్షుడు, శ్రీ మైనంపాటి వెంకటేశ్వరరావు—కార్యదర్శి. శ్రీ ఎస్. దశరథరామిరెడ్డి-గ్రంథాలయాధికారి. శ్రీ జి. సత్యనారాయణ-సభ్యుడు. స్వ. వి.

ఉండవల్లిరేవు దగ్గర కలరా: ఇద్దరి మృతి

మంగళగిరి డిసెంబరు 22: ఉండవల్లి రేవు ప్రాంతంలో 28 మందికి కలరా తగిలి ఇద్దరు మరణించారు.

ఫిర్కా ఆరోగ్య శాఖాధ్యక్షి శ్రీ కె. రామారావు తమ సిబ్బందితో అక్కడకు వెళ్ళి సుకూరు చెయ్యిమనుటికి కలరా నిరోధక ఇంజక్షన్లు చేశారు.

వ్యాధి సోకి లోకల్ ఫండ్ ఆస్పత్రికి వస్తున్న రోగులకు ప్రత్యేకంగా తాత్కాలిక ఏర్పాట్లు చేయించాలని ఆస్పత్రి డాక్టరు శ్రీ డి. రామచంద్రరావు జిల్లా వైద్యశాఖాధికారిని కోరారు. (స్వ. వి.)

లైసెన్సులకు అధికారం

పురపాలక సంఘాలకు యివ్వాలని సూచన

ఒంగోలు, డిసెంబరు 24: ఈ పురపాలక సంఘం ఇక్కడ సమావేశమై "సినిమా థియేటరకు అనుమతులు (లైసెన్సులు, ఇచ్చే అధికారం జిల్లా కలెక్టరుకు ఇచ్చే ప్రతిపాదన త్రోసిపుచ్చి అట్టి అనుమతులు ఇచ్చే అధికారం పురపాలక సంఘాలకు ఇవ్వమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది. పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ శ్రీంగారపు సీతారామయ్య నాయుడు అధ్యక్షతి వహించారు.

పి. పి. ఆర్. చట్టం క్రింద సినిమా హాలులకు లైసెన్సులు ఇచ్చే అధికారం కలెక్టరుకు ఉండకూడదని, ఆ అధికారం పురపాలక సంఘాలకు ఇవ్వాలని సూచిస్తూ తిండివనం పురపాలక సంఘం చేసిన తీర్మానం అనుసరించి, స్థానిక పురపాలక సంఘం పై విధంగా తీర్మానించింది.

ప్రసూతి వైద్య శిక్షణ సంక్షేమ కేంద్రానికి పరికరాలు సమకూర్చడానికి గాను పురపాలక సంఘం 1420 రూపాయలు మంజూరుచేసింది. రహదారులు, నూతుల మరమ్మతులకు సంబంధించిన అంచనాలను కూడా ఆమోదించింది.

ఉపాధ్యాయుడు శ్రీ డి. వారాయణరావు అధ్యక్షతన పురపాలక సంఘం జరిపిన ప్రత్యేక సమావేశంలో 25 కుర్చీలు, రెండు మేజాబల్లలు కొనే విషయం చర్చకురాగా సభ్యులలో ఘర్షణ చెలరేగింది. కొన్ని పనులకు కంట్రాక్టర్లను నియమించే విషయంలో కూడా సభ్యులు ఘర్షణ పడ్డారు. (స్వ వి.)

కురిచేడు హైస్కూలు నూతన భవనం

జిల్లాకలెక్టరు ప్రారంభోత్సవం

నెల్లూరు, డిసెంబరు 20: కురిచేడు గ్రామంలో ఉన్నతపాఠశాల నూతన భవనానికి జిల్లాకలెక్టరు శ్రీ మహమ్మద్ మొహిబుల్లా నిన్న ప్రారంభం చేశారు. సభకు శ్రీ దొడకొండ వెంకట్రామయ్య అధ్యక్షతి వహించారు.

శ్రీ రావిపాటి మహానంద స్వాగతమిచ్చారు. సంఘాలు, వ్యక్తులు, సన్మానపత్రాలు సమర్పించారు. తరువాత కలెక్టరు ప్రసంగిస్తూ, ప్రభుత్వంఅమలుజరిపే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు పూర్తిగా సహకరించాలనీ, ఉద్యోగులు ప్రజాసేవాభిలాషను అలవర్చుకోవాలనీ ఉపాధ్యాయులు స్వతంత్ర భారతంలో తమ బాధ్యతలు గుర్తించాలనీ కోరారు. జిల్లా ప్రణాళికాధికారి శ్రీ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ యీప్రాంతం అభివృద్ధికి ప్రభుత్వం హెచ్చుశ్రద్ధ చూపాలని కోరారు. గుంటూరు, కర్నూలు, జిల్లాల సరిహద్దు ప్రాంతాలు కొన్ని కలిపి యీ ప్రాంతాన్నంతటిని ఒక జిల్లాగాచేస్తే బాగుంటుందని సూచించారు.

శ్రీ రావిపాటి మహానంద వందన మర్పించారు.

మహబూబ్ నగర్‌లో లోక్‌సేవ శిక్షణ శిబిరం

హైదరాబాదు, డిసెంబరు 24: యువకులు క్రమశిక్షణ, త్యాగదీక్షను, అలవర్చుకోవాలని జల విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నిన్న మహబూబ్ నగరంలో లోక్ సహాయక సేవాక్షణ శిబిరానికి ప్రారంభం చేస్తూ వుద్బోధించారు.

దేశం ఇంకా ఆర్థికంగా బాగుపడవలసివుందని దేశదారిద్ర్యంవిమోచనకు, యువకులు కంకణం ధరించాలనికోరారు. గ్రామాలకు వెళ్ళి కృషి చేయాలని, నిర్మాణ కార్యక్రమమే ఇందుకు శరణ్యమని అన్నారు.

ఆంధ్ర-తెలంగాణా చేనేత సంఘాల విలీనం

హైదరాబాదు, డిసెంబరు 26: హైదరాబాదు చేనేత కాంగ్రెసు సొసాయి సంఘం శ్రీ కొ



కాశ్మీరుకు భారతదేశంలో సరాసరి బాట—బనిహాల్ కనుమద్వారా నిర్మిస్తున్నారు. దీని పొడవు 1.6 మైళ్లు. డిసెంబరు 22 న డా॥ రాధాకృష్ణన్ దీనికి ప్రారంభం చేశారు. ఈ మార్గానికి జవహర్ లాల్ (జవహర్) పేరు పెట్టారు.

భూమి సంస్కరణలవల్లనే పేదరికం పోదు

పరిశ్రమలను పెంపొందించాలని వర్తకులకు కార్మిక మంత్రి సలహా

[illegible]కొల్లి, డిసెంబరు 26: "కేవలం [illegible]సంస్కరణల వల్లనే పేదరికం [illegible]తూనే పోతుందనుకోవడం శుద్ధ [illegible]పాటు. జనాభా పెరుగుతున్న జె[illegible] భూమి పెరగడం లేదు గదా! [illegible]రికాన్ని నాశనంచేయడానికి మనం [illegible]మికంగా కూడా అభివృద్ధి చెం[illegible]. అందుకు వనీ కృషి ముఖంతా [illegible]పెట్టుబడులను పారిశ్రామికాభి[illegible]కి వినియోగించడం శ్రేయస్కరం" [illegible]ని కార్మిక శాఖామంత్రి శ్రీ పల్లూరి [illegible]నరాజు గారు పేదిక్కడ తమకు [illegible]రపాలక సంఘంవారు జరిపిన పౌర [illegible]నా న్నా నికి సమాధానమిస్తూ [illegible]పారు.

పురపాలక సంఘం సమర్పించిన [illegible]న్నాళ్ల పత్రంలో, పట్టణంలో నీటి [illegible]సరఫరా ప్రణాళికను ప్రారంభించడా[illegible]కి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు [illegible]స్తుందా? చేయాలని, పట్టణ పరి[illegible]మాలలో ఉన్న తోటాడ అగ్రహారపు [illegible]కట్టి గ్రామ రైతులకు, పాట సా[illegible]కు సౌకర్యం కలిగించ [illegible]చాలి కి రాష్ట్ర ప్రభుత్వం [illegible]న్న మంజూరుచేయాలని వరద నివా[illegible]నకు కారణాలని గట్టను బలపరచి [illegible]త్తుచేయించుటకు పురపాలక సంఘం [illegible]ఖర్చులనుసరించ వాలుగనవలసిన విరాళం 1952 లోనే చెల్లించినప్పటికీ, యింకా [illegible]రకూ రాష్ట్ర ప్రభుత్వం దానిని [illegible]రంభించడానికి ఉత్తర్వులు జారీ [illegible]యలేదనీ, అందుకు మంత్రి తగుశ్రద్ధ వహించాలనీ, ప్రజలూ, పురపాలక సంఘమూ పట్టని చెప్పుకుంటున్నా వినక ప్రభుత్వం ఈ పురపాలక సంఘాన్ని మొదటిగ్రేడుకు మార్చి ఉత్తర్వులు జారీచేసిందనీ, దానిని ప్రభుత్వంచే పునరాలోచన చేయించి ఆ ఉత్తర్వులను రద్దు చేయించాలనీ కోరారు.

మంత్రి శ్రీబసవరాజు సమాధానమిస్తూ ఇలా చెప్పారు. ఈ పురపాలక సంఘం మొదటిగ్రేడుకు మార్చరాదనే కోరిక గురించి తోటాడ వంతెన, కారదానది వరదనివారణలగురించి ముఖ్యమంత్రితో మాట్లాడి తగువర్యతీసుకుంటాను. తెలంగాణాలో రెండున్నర కోట్ల వ్యయంతో పేదలకు యిళ్లు కట్టించాం. అదేవిధంగా పురపాలక సంఘాలు కూడా పేదలకు యిళ్లు కట్టించడానికి పూనుకుంటే ప్రభుత్వం అందుకు తగు ధనసహాయం చేయగలదు. అడవులనుకొట్టి భూమిసాగు చేదామన్న తలంపు తప్పు. అడవులు కొట్టివేయడం వల్ల భూమిసమస్య తీరదు.

తరువాత మంత్రి తుమ్మపాల పంచదార ఫ్యాక్టరీ కార్మిక సమావేశంలో పాల్గొన్నారు. ఇటీవల అధ్యాక్టరీ కార్మికులను పనులనుంచి తొలగించడానికి నిరసిస్తూ కార్మిక సంఘం మంత్రికి విజ్ఞప్తి సమర్పించినది. కార్మిక సంఘం ఏర్పాటు చేసిన సభలో ఆయన ఉపన్యసిస్తూ-కార్మికుల న్యాయమైన కోరికలను తీర్చడానికి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదనీ, కార్మికులు చీటికీ మాటికీ సమ్మెలు సాగించేయుపన్తత్వాన్ని మార్చుకోవాలనీ చెప్పారు. తిత్వాతి ఫ్యాక్టరీ యజమానులు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు.

మంత్రి సర్సీపట్నంలో జరిగిన సభలో ప్రసంగించి యిక్కడికి 22 న లేదీ సాయంకాలం వచ్చారు. అర్ధరాత్రి పట్టణంలోటరీ క్లబ్బువారు చేసిన విందులో ఆయన పాల్గొన్నారు.

సామర్లకోటలో స్వాగతం

సామర్లకోట డిసెంబర్ 24: విశాఖపట్టణం జిల్లాలో పర్యటనకు కలకత్తా మెయిలులో వెళ్లుతున్న రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖామంత్రి శ్రీ పల్లూరు బసవరాజు నిన్న సామర్లకోట రైల్వేస్టేషన్‌లో భారతీయ రైల్వే యూనియన్ కాంగ్రెసు నాయకులు శ్రీకాకరాల కామేశ్వరరావు, మండదార ఫ్యాక్టరీ కార్మికుల నాయకుడు శ్రీ ఉండవల్లి నారాయణమూర్తి, శ్రీ బొమ్మకంటి లక్ష్మీధర సింహశాస్త్రి మున్నగువారు స్వాగతం ఇచ్చారు. పండదార ఫ్యాక్టరీ పనివారు సమ్మెజరపడానికి నోటీసు ఇచ్చిన సంగతి మంత్రికి సవివరంగా నివేదించడమైనది. దానిని గురించి తాము ఇదివరకేంతో తెలుసుకున్నామని కార్మికులకు న్యాయం కలుగజేయడానికి ప్రయత్నిస్తామని శ్రీ బసవరాజు చెప్పారు. తోందర పడవద్దని కార్మికులను ఉద్బోధించారు.

విశాఖ జిల్లాలో పర్యటన

ఎలమంచిలి, డిసెంబరు 26: రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖా మంత్రి శ్రీ పల్లూరి బసవరాజు నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. స్టేషన్‌లో శాసన సభ్యులు శ్రీ సాగి సూర్యనారాయణరాజు, శ్రీ సి. వి. సూర్యనారాయణరాజు, శ్రీ వి. వి. కృష్ణంరాజు బహదూర్, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి, తిదితిరులు మంత్రికి స్వాగతం ఇచ్చారు. పాయకరావు పేటలో శ్రీ సూర్యనారాయణరాజుగారి గృహంలో మంత్రి గౌరవార్థం విందు చేశారు.

కార్మికశాఖా మంత్రి సక్కపల్లిలోని అభివృద్ధి కేంద్ర కార్యాలయం దర్శించారు.

తరువాత ఏటికొప్పాకలోని పండదార ఫ్యాక్టరి దర్శించారు. ఫ్యాక్టరిపక్క ఫ్యాక్టరీ సంఘాధ్యక్షుడు శ్రీ పి. ఎల్. ఎన్. రాజు, కార్యదర్శి శ్రీ సి. వి. సుందర్శనరాజు వారికి స్వాగతం ఇచ్చారు. మంత్రిగారికి అల్పాహార విందు చేశారు.

నరసీపట్నం వెళ్ళే దారిలో ఉరట్ల క్లాత్ అభివృద్ధి కార్యాలయం శ్రీ బసవరాజు చూచారు.

తరువాత నరసీపట్నంలో రామకోటేశ్వర పద్ధ జరిగిన బహిరంగ సభలో కార్మికశాఖా మంత్రి ప్రసంగించారు. శ్రీ మిస్సుల సూర్యనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. పట్టణ కాంగ్రెసు సంఘము, సంక్షేమ సంఘము, తాలూకా రైతు సంఘము మంత్రికి స్వాగత పత్రములు సమర్పించినవి. పార్లమెంటు సభ్యుడు శ్రీ వీరన్న పడాల్ ప్రసంగించారు.

స్వాగత పత్రాలకు సమాధానం ఇస్తూ శ్రీ బసవరాజు ఇలా చెప్పారు. "పేదల కష్టార్జిత మేధానిధులపద్ద ఉన్నది. వారి ద్రవ్యంలో అందరికీ భాగం ఉన్నది. దేశంలో నూటికి 70 మంది వ్యవసాయంమీద ఆధారపడి జీవిస్తున్నారు. చాలినంత ఆదాయం ఎవరికీ లేదు. ఈ పరిస్థితి అభివృద్ధి పరచడానికి పరిశ్రమలు స్థాపించుకోవడంకన్న మార్గంలేదు. ధనికులు అయిన వారు దేశాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి పరచడానికి తమ డబ్బు ఖర్చుపెట్టవలసి ఉన్నది. అలాగే దేశంలో దారిద్ర్యం నిర్మూలనం అవుతుంది. ఈ కార్యక్రమం సఫలం కావడానికి ప్రభుత్వంకూడా చేయూత నిస్తుంది.

"దేశంలో ఉన్న ఖనిజ సంపద సక్రమంగా వినియోగించి దేశాన్ని అభివృద్ధి పరచవలసి ఉన్నది."

శ్రీ సాగి సూర్యనారాయణ రాజు కూడా ఉపన్యసిస్తూ, రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులను బలపరచి బలపిపడని ప్రజలను అర్థించారు.

శ్రీ బసవరాజు ఇక్కడినుంచి అనకాపల్లి వెళ్లారు. (స్వ. వి.)

రైలు క్రిందపడి ఇద్దరు స్త్రీల మృత్యు

విజయవాడవద్ద దుర్ఘటన

మంగళగిరి, డిసెంబరు 26. నిన్న ఉదయం బక్కింగ్ హామ్ కాలువమీద వంతెన దాటుతుండగా వెనుకనుంచి వస్తున్న కలకత్తా మెయిలు క్రింద ప్రమాదవశాత్తుపడి ఇద్దరు పడిచయస్సులో ఉన్న స్త్రీలు వెంటనే మరణించారు.

వారితోపాటు వంతెన దాటుతున్న ఒకయువకుడు తంతి తీగలను పట్టుకుని ప్రమాదం దప్పించుకున్నాడు.

మరణించిన స్త్రీ లిద్దరూ తాడేపల్లి వాస్తవ్యులు. (స్వ. వి.)

ఒంగోలు చెరువులో వృద్ధుని శవం

ఒంగోలు, డిసెంబరు 24: రంగారావు చెరువులో ఈ నెల 18 సాయంత్రం ఒక వృద్ధుని శవం కనుపించింది. పోలీసులు శవాన్ని బయటికి తీశారు. దర్యాప్తు సాగుతోంది.

పారిశ్రామిక అభివృద్ధికి పెట్టుబడిదారుల బాధ్యత

ఆర్యవైశ్య మహాసభలో హయగ్రీవాచారి ప్రసంగం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

వరంగల్లు, డిసెం 28: "వ్యాపార వాణిజ్యాలు, వివిధ పరిశ్రమలు అభివృద్ధి పరచడానికి భారత ప్రభుత్వం ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో చాల డబ్బు కేటాయించినది. పెట్టుబడిదారులు ముందుకు వచ్చి ఈ ప్రయత్నానికి తోడ్పడి, పారిశ్రామికాభివృద్ధి సాధించవలసిఉన్న"దని వరంగల్లులో జరిగిన ఆర్యవైశ్య మహాసభలో ప్రసంగిస్తూ స్థానిక పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి ఉద్బోధించారు.

శ్రీ హయగ్రీవాచారి తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు: వైశ్యులు ఏ రంగాలలో అభివృద్ధి సాధించినా, అనువంశికంగా వస్తూన్న వ్యాపార బాధ్యతలేకుండా విడిచిపెట్టకూడదు. చదువుకునే వారు ఉద్యోగాలలో చేరడానికి ప్రయత్నించకుండా సాంకేతిక విద్యాభ్యాసానికి పూనుకోవలసి ఉన్నది."

వరంగల్లులో ఇంజనీరింగు కళాశాల స్థాపించడానికి ఆర్యవైశ్య మహాసభ కూడా తోడ్పడాలని శ్రీ ఆచారి కోరారు. శ్రీ మూదిరాజు రామకోటేశ్వరరావు కూడా మహాసభలో ప్రసంగించారు.

సాహిత్య సమ్మేళనం

ఆర్యవైశ్య మహాసభ సందర్భంలో నేటి ఉదయం ఇక్కడ సాహిత్య సమ్మేళనం జరిగినది. ఆదాయంపన్ను అప్పీలేట్ ట్రిబ్యునల్ సభ్యుడు శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశెట్టి అధ్యక్షత వహించారు. శ్రీ మదూరి సురేందర్ ఉర్దూలో రచించిన గేయాలు చదివారు. శ్రీయుతులు కొప్పరాపూరి సత్యనారాయణ, కొత్తూరు నీలయ్య, సోమా వరసయ్య, జవ్వాజి సుబ్బరాయగుప్త, పోలా కృష్ణమూర్తి, గుండా ముకి లింగకవి, అంజయ్య, కె. వీరేశం శ్రీమతి తాయారమ్మ ప్రభృతి కవులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు.

శ్రీ చంద్రాకౌంతియ్య కవులు అందరికీ శాలువలు బహూకరించారు.

కొత్తపన్నుల విధింపు

ఆర్యవైశ్య మహాసభ రెండవరోజు సమావేశంలో తెనాలి వాస్తవ్యులు శ్రీ ఎన్. వెంకటనారాయణ ప్రసంగిస్తూ, "స్వతంత్రంవచ్చిన తరువాత వైశ్య జాతి అధోగతిపాలు అయినదని, వాణిజ్య పరిశ్రమల అభివృద్ధిని ప్రోత్సహించకుండా ప్రభుత్వం కొత్తకొత్త పన్నులు సృష్టించి వేస్తున్నదని, వైశ్యజాతి ఏకమై తమకు జరుగుతున్న ఈ అన్యాయం ప్రతిఘటించా"లని హెచ్చరించారు. సభకు శ్రీ జాలూరు పీ. శివలింగం గుప్త అధ్యక్షత వహించారు.

విజయవాడ పురపాలక సంఘ సభ్యుడు శ్రీ అన్నపరపు సుబ్బారాయగుప్త మాట్లాడుతూ, "వైశ్యులు రాజకీయ రంగంలో ప్రవేశించి, తమ సంపదను దేవాలయాదుల ఉద్ధరణకు, ఉన్నవాలకు కన్న జాతి అభివృద్ధికి వినియోగించా"లని విజ్ఞప్తిచేశారు.

శ్రీ కె. నాగభూషణం, సికిందరాబాదు డెప్యూటీ మేయరు శ్రీ కిర్నాం సత్యనారాయణ, శ్రీ బి. ఎన్. గుప్త మున్నగువారు కూడా ప్రసంగించారు. శ్రీ బి. ఎన్. గుప్త ప్రతి వైశ్యకుటుంబము ఒక్కొక్క రూపాయ విరాళం ఇస్తే, తాలూకాకు ఒక విద్యార్థి వసతి గృహం నెలకొల్పవచ్చునని చెప్పారు. "వరకట్నాలు తీసుకోవనుని ఖరారు నామా వ్రాసి ఇచ్చిన విద్యార్థులకు మాత్రమే వైశ్యవిద్యార్థి వసతిగృహాలలో ప్రవేశం కల్పించా"లని శ్రీ కొప్పరాపూరి సత్యనారాయణ గుప్త చెప్పారు.

ఈ రాత్రి (22 న) వినోద కార్యక్రమాలు జరిగినవి. వరంగల్ వాస్తవ్యుడు ధ్వన్యనుకరణ నిపుణుడు. విచిత్ర వేషధారణా చతురుడు అయిన శ్రీ పేరెళ్ళ వేణుమాధవ్, నరకాసురుడి శశికళ (ముద్రాసు) తమ కళాప్రదర్శనంతో సభ్యులను ఆనందింపచేశారు. వారికి బహుమతులు ఇచ్చి సన్మానించారు.

కడప సేవాసమితిచే రోడ్డు పునర్నిర్మాణం

కడప, డిసెంబరు 21: జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ సత్యనారాయణ పట్నాయక్ ఇటీవల ప్రారంభించిన పరిశుభ్ర వారోత్సవంలో పట్టణసేవా సమితి ఆధ్వర్యాన ప్రభుత్వ కళాశాలకు వెళ్ళే ఒకగోడ్డును పునర్నిర్మించటం జరిగింది.

ఈ కార్యక్రమంలో శ్రీయుతులు ఎ. రామస్వామి నాయుడు, శివశంకర నారాయణ, సి. లక్ష్మీరెడ్డి, శ్రీమతి పి. సత్యవతి, కుమారి కె. నీలాకుమారి ప్రభృతులు పాల్గొన్నారు. మంటపంపల్లి వాస్తవ్యుడు శ్రీ పి. రఘుడారెడ్డి కార్యక్రమ నిర్వహణకు రు 50 విరాళం ఇచ్చారు.

మద్యనిషేధశాఖా మంత్రి శ్రీ ఎం. నరసింగరావు ఇటీవల ఇక్కడ పర్యటించినప్పుడు రోడ్డును సందర్శించి సేవా సమితి సభ్యులను ప్రశంసించారు.

విద్యుచ్ఛక్తిశాఖజమా ఖర్చుల లోపాలు

మరికొంత సిబ్బందిని వేస్తేగాని తేలవట

హైదరాబాదు, డిసెంబరు 26: ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ జమాఖర్చులను తనిఖీ చెయ్యడానికి ఆంధ్ర ప్రభుత్వం నియమించిన ఉపసంఘం 4 వ లేదీన తమ నివేదికను సమర్పించారనీ, మరికొంత సిబ్బందిని నియమించి ఈ విషయం ఇంకా పరిశీలించి లెక్కలు తేల్చాలని వారు సూచించారని తెలుస్తోంది.

ఆంధ్రరాష్ట్రం విడిపడ్డాక ప్రథమ పంచవర్ష ప్రణాళికలోని 2½ సంవత్సరాలలో విద్యుచ్ఛక్తిశాఖ 14 కోట్ల రూపాయలు వచ్చించిందనీ, అందులో 90 లక్షల రూపాయలు అవామతం పద్దులో ఉన్నదనీ ఉపసంఘం వారు కనుక్కున్నారట.

ఈ శాఖలో అక్కౌంట్సు నిమిత్తం ప్రత్యేక సిబ్బంది ఉన్నా వారు తమ పనులు సక్రమంగా నిర్వహించే వాతావరణం కనుపించలేదనీ, అటి పరిస్థితి లేనప్పుడు అక్కౌంట్స్ చీఫ్ కంట్రోలర్ అనే ఉద్యోగాన్ని రద్దు చేయమనీ ఉపసంఘంవారు సూచించారట.

శాఖాధిపతి ఎంతసేపు పని ఎంత అయిందీ చూచారట గానీ లెక్కలవిషయం పట్టించుకోలేదట. అందువల్ల జమాఖర్చులను సక్రమంగా ఉంచేటట్టు చూడాలని ఉపసంఘం సూచించారట.

ఉపసంఘం వారు చిత్తూరు, గూడూరు, గుంతకల్లు, విజయవాడ, రాజమండ్రి, సింహాచలంలోని వస్త్ర పరిశ్రమాలు భద్రపరచే కేంద్రాలను తనిఖీ చేశారనీ, ఈమధ్య చిత్తూరులో ఏర్పాటు చేసిన కేంద్రం బాగా ఉన్నదనీ, తుంగభద్రసంచితిరలించిన సరుకు ఇక్కడకు చేరవలసిరుచాతిలెక్కపరి పోలేదనీ తెలుస్తోంది.

ఉపసంఘ సభ్యులు: ఆర్థికశాఖ డిప్యూటీ కార్యదర్శి, మా జీ అక్కౌంటెంట్ జనరల్.

నగర పారిశుద్ధ్యం మంత్రిశ్రద్ధ

పురపాలక సభ్యుని చర్యపై విమర్శ

హైదరాబాదు, డిసెంబరు 26: స్థానిక సంస్థల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మొన్న గాంధి భవనం వద్దనుండి మురికినీరు పోయేమోరాలు శుభ్రగోడలకు కూడా దెబ్బతగిలేటు ప్రవహిస్తున్న అవిధులను చూసి పురపాలక సంఘ సభ్యుడు తనిఖీకి సిమెంటు రోడ్డు వేయించుకు చేందుకు మంజూరు చేయించుకున్న రు 6 వేలను ముందు ఆమురికి కూపం బాగు చేసేందుకు మళ్లించవలసిందిగా సూచించారు. పురపాలక సభ్యుడు తాను ఇవ్వవలచిన శ్రీ 4 వేలుపెట్టి తనవిధిలో రస్తాపని కొనసాగించ వచ్చని వస్తే ఏడు డబ్బును బటి నగరపాలక సంఘం చేయవలసినది చేస్తుందని అన్నారు.

పురపాలక సిబ్బందికోసం నిర్మించిన గృహాలను, చేసిన సౌకర్యాలను మంత్రి చూశారు. అంబర్ పేటలో మురికిని ఎరువుగా చేసే పద్ధతులను పరిశీలించారు. తరువాత పురపాలక సంఘ కార్యాలయం సందర్శించారు.

కంచిక చెర్లలో గ్రామ నాయక శిక్షణ శిబిరం

కంచికచెర్ల, డిసెంబరు 21: సమాజ వికాస కేంద్ర ఆధ్వర్యాన ఈ నెల 16 వ లేదీనుంచీ నాలుగు రోజులపాటు ఇక్కడ నిర్వహించిన గ్రామ నాయక శిక్షణ శిబిరానికి విజయవాడ సబ్ కలెక్టరు ప్రారంభోత్సవం జరిపారు. కాపవ సభ్యుడు శ్రీ మాగంటి రామయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

మొదటి రోజు కార్యక్రమంలో శ్రీయుతులు ఆర్. బుచ్చి రామయ్య, ఎం. రామకృష్ణశాస్త్రి, ఎ. భాస్కరరావు, శ్రీ మతి కె. అచ్చమాంబ ప్రసంగించారు. నూజివీడు సమాజ వికాసశాఖ ఆధ్వర్యాన చలనచిత్ర ప్రదర్శన జరిగింది. రెండవనాడు అభివృద్ధి శాఖోద్యోగి శ్రీ ఎం. జె. ఎస్. సుందర్రావు పతాకోత్సవం జరిపారు. సహకార సంఘాల ఇన్‌స్పెక్టరు శ్రీ జె. వి. నరసింహం, శ్రీ యుతులు అడుసుమిల్లి సూర్యనారాయణ, వీర మాదనేని వెంకటేశ్వరరావు మాట్లాడారు. రాత్రి "శ్రేయోరాజ్యం" అనే బుర్రకథ చెప్పారు. మూడవనాటి కార్యక్రమం శ్రమదానంతో ప్రారంభమైంది. శ్రీయుతులు ఎం. శేషరావు, కె. విశ్వేశ్వరరావు, జిల్లా పశువైద్య శాఖాధికారి, సాంఘిక విద్యా నిర్వాహకుడు శ్రీ జి. పి. రాజు ప్రసంగించారు.

చివరి రోజున శ్రీ యుతులు కె. వెంకటేశ్వరరావు, బుద్ధిరాజు సుబ్బారావు మాట్లాడారు.

చైనా స్త్రీల సాంస్కృతిక బృందం ఒకటి ప్రస్తుతం భారతదేశంలో పర్యటిస్తున్నది. భారత వ్యవసాయ పరిశోధనా సంస్థలో గోధుమను చూస్తున్నారు

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి ఇటీవల గుంటూరుజిల్లా కాంగ్రెసు సంఘం తరపున అధ్యక్షుడు శ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు సత్కారపత్రం సమర్పించారు.

గుంటూరు హిందీ ప్రేమీ మండలి

గుంటూరు, డిసెంబరు 30: దక్షిణ భారత హిందీ ప్రచార సభ నిర్వహించిన వివిధ హిందీ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి నిన్న శ్రీ కర్రూపరపు రామకృష్ణమూర్తి ప్రమాణ పత్రాలు, బహుమానాలు పంచిపెట్టారు.

సభకు శ్రీ వాడిగోవిందరాజులు నాయుడు అధ్యక్షత వహించారు. శ్రీ గురివాడ పురాణపు రావు సభాధ్యక్షుణి సభికులకు పరిచయం చేశారు. హిందీ ప్రేమీమండలి కార్యదర్శి శ్రీ దన్నా బత్తుల లక్ష్మీనరసింహమూర్తి నివేదిక సమర్పించారు. శ్రీయుతులు అక్కిపల్లి లక్ష్మీనారాయణరావు, కె. రామకృష్ణమూర్తి సభాధ్యక్షుడు హిందీ ప్రాముఖ్యాన్ని వివరించారు.

శారదా నికేతనం బాలికలు జాతీయ గీతం గానంచేశారు.

కర్నూలు జిల్లాలో పంటలనష్టం

ఎం. వెంకటయ్య వినతి

పొన్నూరు డిసెంబరు 21 ఈ సంవత్సరం అధికవర్షాల వల్ల జిల్లాలో కొర్ర, జొన్న, ప్రత్తి మిదలైన పైరులకు విపరీత నష్టంకలిగింది కాబట్టి మిగులు రాష్ట్రాలనుండి ఆహారధాన్యాలు తెప్పించి ప్రజలకు చౌక విక్రయశాలల ద్వారా సరఫరా చెయ్యాలనీ, భూమిశిస్తులను ఇప్పుడు వసూలు చెయ్యటం మానాలనీ కోరుతూ జిల్లా కిసాన్ సమ్మేళనం కార్యదర్శి శ్రీ ఎం. వెంకటయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నూరెంబర్ (జర్మనీ)లో నూర్బిలో పిల్లల ఆటవస్తువుల ప్రదర్శన జరగనున్నది. దాదాపు 70 వేల రకాలను ప్రదర్శిస్తారు. జర్మనీలో తయారైన ఒక పిల్లలకారును (విద్యుచ్ఛక్తితో నడపవచ్చు—ఒక తీగ ఆధారంతో ఎటు కావాలంటే అటు తిప్పుకోవచ్చు) స్వీడన్ రాజు గుస్టావ్ ఆడిస్తున్నారు.



మూడు కొత్త జాతీయులు—పదినయా పైసలు, రు నయా పైసలు, ఒక నయా పైసా.

'అనాసిన్'
నొప్పిని జయించుటకు
నాలుగు మందుల కూడిక
1. క్వినైన్ సల్ఫేట్ 2. ఫినాసిటిన్
3. కఫిన్ 4. అసిటల్ సాలిసిలిక్ ఏసిడ్
'అనాసిన్'— గొప్ప బాధానివారిణి—వైజ్ఞానికంగా కూర్చబడిన నాలుగుమందులను, గరిగియున్నది, అవి సరమలముల్యస్థానములందు సంయుక్తచర్యను జరిపి, తలనొప్పులు, జలుబులు, జ్వరము, దంతబాధ, కండ నొప్పులనుండి కూడిగా, సురక్షితమైన శీఘ్రవిముక్తిని గరిగించును. బాధానివారణకు 'అనాసిన్' కంటె అతివేగముగా పనిచేయునట్టిది మరేదీ లేదు. నేవించుటకు 'అనాసిన్' కంటె అతిసురక్షితమైనట్టిది మరేదీ లేదు. జాగ్రతకముందు కొనుడు! 'అనాసిన్' వైద్యుని కొనదయోగము వంటిది. అది గుండెలకు హానిగాని కడుపు ఉబ్బరముగాని కలిగించదు. 'అనాసిన్' లక్షలాది జనులకు బాధానివారణ ఎందుకనగా ప్రతివాడున్ను 'అనాసిన్' ను కొనగలరు.
ఒక ప్యాకెట్ ధర 2 అణాలు మాత్రమే.
నాలుగు మందుల సూత్రమైన 'అనాసిన్' వాడుడు
WILL NOT UPSET THE STOMACH
DOES NOT HARM THE HEART
ANACIN
TABLETS
GLOFFER BROWNE & COMPANY PRIVATE LIMITED
MAGNET HOUSE, DOUGLAS ROAD, BOMBAY
WHITEHALL PHARMACAL COMPANY NEW YORK U.S.A.
V 103

గంటలపంచాంగం

శ్రీ దుర్ముఖి సం॥ మార్గశిర బ॥ ద్వాదశి
1956 సం॥ డిశంబరు 28 శుక్రవారం
సు॥ ద్వాదశి రా 8-2 విరా 18-18
సర్యం 22-34 ల 24-16 కు.
బ॥ త్రయోదశి డిశంబరు 29 శనివారం
సు॥ త్రయోదశి రా 4-15 అ మా 19-58
సర్యం రా 1-57 ల 8-41 కు.

ఆంధ్రపత్రిక

ఒకటే యని యెఱుంగుదు
పరమార్థ సుక్షేత్రము తన మనంబున కగు దా
వొరుంబక పనిసేయుటనికి
పరాయణము పరమదర్శ పథమంబెల్లన్
(మహాభారతము)

శ్రీ దుర్ముఖి సం॥ మార్గశిర బ॥ ద్వాదశి
శుక్రవారం

అసక్తిలోపించిన విమర్శ

దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తరువాత ప్రజలకు దేశీయమైనవాటిపై అభిమానం కల్గించడానికి ప్రత్యేక కృషి అవసరమైనది. దేశం పరాధీనంగా వుంటున్న రోజుల్లో ప్రజలకు—అక్షరాస్యులకు, నిరక్షరాస్యులకు కూడా — దేశభాషలమీద సహితం అభిమానం తగ్గిపోయినది. 1920 వ సంవత్సరంలో ప్రారంభమైన స్వదేశీ ఉద్యమం ఇప్పటి కింకా పూర్తిగా ఫలించలేదు. స్వదేశీ పరిశ్రమలను ప్రోత్సహించాలని దేశంలో తయారైన వస్తువులనే వాడుకోవాలని యిప్పటికీ ప్రచారం జరుగవలసివస్తున్నది. దేశభాషలపై యింకా అభిమానం ఏర్పడలేదు. విద్యాబోధన వివిధ దేశీయ భాషల్లో జరుగుతూవున్నా, ఆంగ్ల భాష వ్యామోహం తగ్గలేదు. దేశ భాషలకు సంబంధించి పాశ్చాత్య వ్యామోహం పూర్తిగా తగ్గితేగాని జాతీయ వికాసం సిద్ధించదు.

పరిస్థితులు ఈవిధంగా వుండగా దేశీయ వైద్య విధానాలకు పరిగణన, సముచిత స్థానము లభింపకపోవడంలో ఆశ్చర్యం లేదు. ప్రజల ఆదరణ వున్నప్పటికీ, ప్రభుత్వ పరిగణన, ప్రోత్సాహం లేనంతవరకూ ఈ పరిస్థితులలో మార్పులేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇటీవల దేశీయ వైద్య విధానాలకు కొంత ప్రోత్సాహ మిస్తున్నా, ఆధునిక వైద్య విధానాలను అనుసరిస్తున్న వారు హేళనచేయడంవల్ల దేశీయ వైద్యులు గౌరవపాత్రులు కాలేకున్నారు. ఏ వైద్యవిధానము పరిపూర్ణముకాదని వైద్యశాస్త్రవేత్త లందరూ అంగీకరించిన ద్వేష అసూయలకు ఆస్కారం వుండదు. ఆధునిక వైద్యవిధానమే అనేక శాఖలుగా ఏర్పడింది. ఒక్కొక్క శాఖలో ప్రత్యేక కృషిచేసి ప్రావీణ్యం పొందవలసి వస్తున్నది. పరిశోధనకు, విజ్ఞానానికి పరిమితిలేదు. పరిశోధనల ఫలితంగా చికిత్సా పద్ధతులుకూడా మార్పు చెందుతున్నవి. కాబట్టి కేరళ గవర్నరు బూర్గుల రామకృష్ణరావు గారు సూచించినట్లు ఆధునిక వైద్యశాస్త్రవేత్తలు దేశీయ వైద్యవిధానాలను తూష్ణీంభావంతో త్రోసివేయక శాస్త్రదృక్పథంతో ఆ చికిత్సావిధానాలను పరిశీలించాలి. ఆధునిక శాస్త్రవిజ్ఞానంతో దేశీయ వైద్య, చికిత్సా విధానాలను పరిశీలించి, పరిశోధించి ఆ పద్ధతులు ఎంతవరకు శాస్త్రసమ్మతము, ఎంతవరకు శాస్త్రబద్ధము అనే విషయాలను నిర్ధారించాలి. సమగ్రమైన పరిశోధన, పరిశీలనచేయక ఏ విధానాన్ని నిరసించడం సబబుగాదు.

దేశీయ వైద్య, చికిత్సా విధానాలకు ప్రోత్సాహం ఇచ్చే విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలు కూడా తృప్తికరంగా లేవు. కొన్ని లోపాలుకూడా వున్నవి. ఆధునిక, దేశీయ వైద్యవిధానాలను సమన్వయ పరచాలని, రెంటినీ మేళవించి ఒక నూతన వైద్య, చికిత్సా విధానాలను రూపొందించాలని ప్రయత్నించడంవల్లనే దేశీయ ఆధునిక వైద్య విధానాలను అవలంబిస్తున్నవారి మధ్య స్పర్ధలు, వైమనస్యాలు ప్రబలుతూవున్నవి. అస్త్ర, శస్త్రచికిత్సా పద్ధతులవలెనే దేశీయ చికిత్సా విధానాన్నికూడా ఒక ప్రత్యేక చికిత్సా విధానంగా పరిగణించి ఆ విధానాన్ని ప్రోత్సహించడం అవసరం. ఈ రెండు విధానాలనూ సమన్వయ పరచడానికి, మేళవించడానికి ప్రయత్నించడంకంటే, ఒకదానికొకటి అనుబంధంగా వుండేటట్లు ఈ విధానాలను ప్రోత్సహించాలి. ఆ దృష్టితోనే వైద్యవిద్యావిధానాలను తయారు చేయాలి. ఇందుకు దేశీయ వైద్య గ్రంథాలను ఆంగ్లభాషలోకి అనువదించి ప్రచురించడం ఆధునిక వైద్య గ్రంథాలను, సాధ్యమైనంత వరకు దేశీయభాషల్లో ప్రచురించడం అవసరం. పాశ్చాత్య వైద్యవిధానాలను ఆధునికం అని నిర్వచన చేయడంవల్ల దేశీయ వైద్యవిధానాలు పురాతనములనే భావం కలిగి వాటి విలువ తగ్గడంకూడా జరిగిపోతున్నది. అలాగాక పూర్వ వైద్యవిధానం వున్నందువల్ల ఇప్పటి వైద్య విధానాలు ఆధునికము లైనవని గ్రహిస్తే రెంటినీ సమదృష్టితో చూడడం సాధ్యం.

ఆధునిక వైద్యులు దేశీయ వైద్యవిధానాల్లో పరిశోధనలు చేయడానికి తగిన సదుపాయాలు లేవు. వాటిని కల్పించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రయత్నించాలి. ఆ సదుపాయాలు లేనంతవరకూ ఆధునిక వైద్యులు దేశీయ వైద్యవిధానాల్లో ఆసక్తి చూపడంలేదని నిందించి విమర్శించి ప్రయోజనం లేదు.

శినాయ్‌లో సమితి సేన

జనవరి 1 కి సయిద్‌రేవు ఖాళీ

కైరో, డిసెంబరు 26: సయిద్ రేవుపట్టణ ప్రస్తుతం ఉన్న 1800 సమితి సైన్యంలోనూ 700 మంది డేనిష్, కొలంబియన్ సైనికులను రేవులూయజీ మీదుగా శినాయ్ ఎడారికి పంపుతున్నారని, డేనిష్ సైనికాధిపతి తెలుపుతున్నారు.

జనవరి 1 వ తేదీకి సయిద్‌లో సమితి సైనిక కార్యాలయం ఉండవలసిన అవసరం లేదనీ, ఈ లోగా అందరినీ అక్కడి నుంచి తరలించవచ్చునని వీరు సమితి సైనిక కార్యాలయానికి సూచించారు.

శినాయ్ ద్వీపకల్పంలో సమితి వైమానిక దళాన్ని ఎక్కడుంచాలనే విషయంపై సమితి సైనికాధిపతి జనరల్ బర్న్స్ లిడా విమానాశ్రయంపద్ద ఇజ్రేలీ సైనికాధిపతులతో చర్చించారు.

శినాయ్‌లో రోడ్డు వేయడానికి, ట్రేలుదు గనులను వెతుకుతున్న ఈజిప్షియన్ సైనికులను పని పూర్తయిన తరవాత వెనక్కుపంపి వేస్తారా అని విలేకరులు జనరల్ బర్న్స్‌ను అడిగారు.

ఈజిప్షియన్లకూ ఇజ్రేలీ సైన్యానికీ మధ్య కొంతదూరం ఉండగలరని జనరల్ బర్న్స్ చెప్పారు.

సమితిసైన్యం అల్ మిస్సర్ కు పశ్చిమాన 8 మైళ్ళదూరంలోకి చేరింది.

ఎర్రసముద్రం, అఖాబా సింధుశాఖలను కలిపే కాలువపై ఉన్న పరంఅల్ షేక్ స్థావరంనుంచి ఇజ్రేలీసేనల ఉపసంహరణ విషయం ఇంకా చర్చించవలసి ఉందని శ్రీ బర్న్స్ చెప్పారు.

సౌష్ఠవ పద్ధతులపై విద్యాబోధన

ప్రభుత్వ కృషి: విద్యామంత్రి వివరణ

హైదరాబాదు, డిసెంబరు 26: "మన పిల్లల ఆర్థికపరిస్థితినిబట్టి మీ సంస్థకు ఆర్థికసహాయం, సౌకర్యం, ప్రభుత్వం చేయగలుగుతుందని నేను అనుకొను. ప్రాథమిక విద్య మొదలు కళాశాల విద్యవరకు సౌష్ఠవమైన పద్ధతులపై విద్యాబోధన జరుగడానికి యత్నాలు చేస్తున్నాం" అని విద్యామంత్రి శ్రీ పటాభి రామారావు మొన్న పాదర్ ఘట్టిలో ఆగర్వాల్ హిందీ ఉన్నత పాఠశాల, కళాశాల వార్షికోత్సవాలకు అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

కార్యదర్శి వచ్చే ఏడు యీ సంస్థ పెట్టే పిల్లల తిరగతులకు ప్రభుత్వం ధన సహాయం చేయాలని కోత్తగూడెం ప్రకారం తమకి వచ్చే గ్రాంటు రు 48 వేలనుంచి రు 21 వేలకు పడిపోయిందని చెప్పారు. ఉన్నత పాఠశాలకు సాలీనా రు 50 వేలు, కళాశాలకు రు 12,500, శాస్త్ర విజ్ఞాన కళాశాలకు రు 1 లక్ష వ్యయమవుతోందన్నారు. వచ్చే ఎటినుంచి రాత్రిపూట కళాశాల తిరగతులు నిర్వహించబోతున్నామన్నారు.

మంత్రి పిల్లల తిరగతులకు పనికి వచ్చే పరికరాలనగల మందిరానికి, చిత్రప్రదర్శనకు ప్రారంభం చేశారు. పోటీలలో నెగ్గినవారికి బహుమతులు పంచారు.

మంత్రి మాట్లాడుతూ విద్యాప్రమాణాలు తగ్గిపోకుండా చూడాలన్నారు. తెలుగు మాతృభాష గనుక దానిపట్ల శ్రద్ధ వహించాలని జాతీయ భావహీనం దీని నేర్వాలని, అంతర్జాతీయ భాష అయిన ఇంగ్లీషును నిర్లక్ష్యం చేయరాదని అన్నారు. కొలవలసిన వారికి సంస్కృతం నేర్పడానికి సౌకర్యాలు చేయవచ్చునని సూచించారు. విద్యాలయం దినదినప్రవర్ధమానం గావాలని సుధాకాంక్షలు తెలిపారు.

శ్రీ బి. కిషన్‌లాల్ వందన మర్పించారు.

ఇతరపక్షాలతో ఎన్నికల పొత్తు

కమ్యూనిస్టు నాయకుడు నాగిరెడ్డి ప్రకటన

రాయదుర్గం, డిసెంబరు 24: అనంతపురం జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ పదాలిన్ అధ్యక్షతన గత సాయంకాలం రాణీ థియేటరులో ఒక బహిరంగ సభ జరిగినది. దేశక్షేమం దృష్ట్యా ఇతర పార్టీలతో కలసి కృషి చేయడానికి కమ్యూనిస్టులు సంసిద్ధంగా ఉన్నారని శ్రీ తిరిమెల నాగిరెడ్డి బహిరంగ సభలో చెప్పారు.

రాష్ట్రశాసన సభలో బలిష్ఠమైన కమ్యూనిస్టు పార్టీ ఉన్నందు వల్లనే లోగడ ప్రభుత్వం ఏ మైనా కొన్ని మంచి పనులు చేసినదని శ్రీ నాగిరెడ్డి అన్నారు. బలీయమైన ప్రతిపక్షంఉండవలసిన ఆవశ్యకత గురించి ఆయన వివరించారు. రెండవ పంచవర్ష ప్రణాళిక అమలుపరచడంలో అందరు కలసి కృషి చేయాలని శ్రీ నాగిరెడ్డి విజ్ఞప్తి చేశారు. శ్రీ నాగిరెడ్డి అనంతపురం నియోజక వర్గంనుంచి పార్లమెంటుకు రానున్న ఎన్నికలలో పోటీ చేస్తున్నట్లు చెబుతూ, ప్రజల సహకారం అర్థించారు.

శ్రీ చంద్ర కాంతనాయుడు వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

శిరోమణి లోకనాథ్ బోర్డోలోయ్ కన్నుమూత

గౌహతి, డిసెంబరు 26: అసోం రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ లోకనాథ్ బోర్డోలోయ్ కన్నుమూశారు. ఆయన వయస్సు 70 సంవత్సరాలు. ఆయన కొంతకాలం నుంచి మధుమేహ వ్యాధితో బాధపడుతున్నారు. ఆయన మరణించేటప్పుడు ఆయన కుమారుడు, కుమార్తె, అల్లుడు ఆయన పక్కనే వున్నారు. ఆయన మృతి పట్ల ప్రధాని శ్రీ నెహ్రూ సంతాపం ప్రకటించారు.

శ్రీ బోర్డోలోయ్ 1950 నుంచి 1957 వరకు అసోం ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆయన 1957 ఎన్నికలలో పోటీ చేయలేదు. ఆయన 1957 ఎన్నికలలో పోటీ చేయకపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవలసి వచ్చింది. ఆయన 1957 ఎన్నికలలో పోటీ చేయకపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవలసి వచ్చింది. ఆయన 1957 ఎన్నికలలో పోటీ చేయకపోవడం వల్ల కాంగ్రెస్ పార్టీ అధికారం కోల్పోవలసి వచ్చింది.

యంత్రసామగ్రి ఉత్పత్తి

మండలి ఏర్పాటుకు ప్రభుత్వ నిర్ణయం

ధాకర్ ఉపసంఘ సిఫార్సుల ఆమోదం

న్యూఢిల్లీ, డిశంబరు 26: యంత్రపరికర నిర్మాణ పరిశీలన సంఘం చేసిన ముఖ్యమైన సిఫార్సులను అన్నింటిని ప్రభుత్వం ఆమోదించింది. ప్రభుత్వ, ప్రాతిస్వీకరంగాలలో యంత్రాల అవసరాలనుగురించి, ఈయంత్ర పరికరాల ఉత్పత్తి కార్యక్రమాలను గురించి పరిశీలన చేసిన వీరు ఈ సిఫార్సులు చేశారు.

ప్రభుత్వం ఈసంవత్సరం సెప్టెంబరులో ప్రొఫెసర్ ధాకర్ అధ్యక్షుడుగా నియమించింది. ఈసంఘం ఈ నాలు నెలలు ఈసమస్యలను గూర్చి పరిశీలించి తమ నివేదికను సమర్పించారు. దేశంలో యంత్రాల అవసరాన్ని పురస్కరించుకొని యంత్రాల ఉత్పత్తిని అధికం చెయ్యాలని వీరు సూచించారు.

ఈసంఘంవారు దేశంలో యంత్రాల అవసరాలను గురించి కొన్ని అంచనాలు వేశారుగాని, ప్రభుత్వంవారి అంచనాలు దేశం అవసరాలకు తగినట్లు లేవని భావిస్తున్నది. అయితే ఈసిఫార్సులను ఆమోదించి, ప్రస్తుతం యంత్రాల ఉత్పత్తిదార్లతో ప్రభుత్వం మంతనాలు జాగిస్తున్నది.

భారీ యంత్రాల పరికరాల ఉత్పత్తి ప్రభుత్వమే పూనిక వహించాలని వీరు అన్నారు. పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ కార్యక్రమాలలో ఇందుకు తగిన ఏర్పాట్లు వున్నాయి ఇప్పుడు బ్రిటన్‌లో భారత భారీ యంత్రాల రాయబార వర్గంవారు పర్యటిస్తున్నారు. వారు వచ్చిన అనంతరం ప్రభుత్వం ఈఉత్పత్తి కార్యక్రమాన్ని గురించి తన నిర్ణయాలు చేస్తుంది.

యంత్రనిర్మాణ పరికరాల పరిశ్రమను పెంపొందించడం నిమిత్తం తగు పనులు జరిపించడానికి ప్రభుత్వం వారు ఒక సంఘాన్ని గూడా స్థాపించాలనుకుంటున్నారు. ఈ సంఘం దేశపు అవసరాలను గూర్చి పర్యవేక్షిస్తూ, పరిశీలిస్తూ వుంటుంది.

ప్రాతిస్వీకరంగం వారికి తగు సహాయాన్ని ఒసగూర్చడాన్ని గురించి విదేశాలనుంచి కొంతకాలం విదులను ఆర్థిక సహాయాన్ని, ముడిపదార్థాలను సమకూర్చు కొనడాన్ని గురించి ఈ సంఘం కొన్ని సిఫార్సులను చేసింది.

భారీయంత్రాల పరికరాలు

భారీయంత్రాల నిర్మాణాన్ని గురించి నిర్ణయాలు ఇప్పుడు జరక్కపోయినా, హిందూస్తాన్ యంత్ర పరికరాల కర్మాగారంలో మిల్లింగు యంత్రాల ఉత్పత్తిని గురించి జర్మనీలోని ఒక సంస్థతో ఒప్పందం కుదుర్చుకోవడం పూర్తి అయింది. వారు ఇందుకు సహాయం చెయ్యడానికికూడా అంగీకరించారు. ఉక్కుకేసులను తయారు చేసే యంత్రాలను నిర్మించడాన్ని గురించి గ్వాడేజ్ కంపెనీవారు ఇంకో విదేశీకంపెనీతో మంతనాలు జరుపుతున్నారు. త్వరలోనే ఒక ఒప్పందం పడిరో అవకాశం ఇక్కడ కన్పిస్తున్నది.

భారతదేశానికి అమెరికా గోధుమ

రు 10 కోట్లు అదనంగా కొనుగోలుకు అనుమతి

వాషింగ్టన్, డిసెంబరు 26: ఇది వరలో సుమారు పాతిక కోట్ల రూపాయిల విలువగల (5,68,80,000 డాలర్లు) గోధుమ కొనుబడి కాక అదనంగా ఇప్పుడు సుమారు రు 10 కోట్లు (2,21,86,000 డాలర్లు) విలువగల గోధుమలు, గోధుమపిండి భారతద్రవ్యానికి కొనుక్కోడానికి భారతదేశానికి అమెరికా వ్యవసాయశాఖ అనుమతి ఇచ్చింది.

అమెరికాలో మిగులు పరుకు కొనుబడికి భారతదేశం మూడేళ్ళకు చేసుకొన్న బప్పందం ప్రకారం ఈ అనుమతి ఇచ్చారు.

అమ్ముకోళ్ళు కంట్రాక్టులు 1957 ఆగస్టు నెలాఖరులోగా తీసుకోవచ్చు. సరుకుని భారతదేశానికి 1957 సెప్టెంబరు నెలాఖరులోగా చేర్చుకోవాలి.

చైనాతో జపాన్ రాయబార సంబంధం

టోకియో, డిశంబరు 25: చైనాను గురించి రాయబార సంబంధాలు నెలకొల్పడం, ఉభయదేశాలమధ్య వాణిజ్య నిర్వహణ విషయాలను పరిశీలించాలని నూతన జపాన్ మంత్రివర్గం నిశ్చయించింది. ఈ సమావేశానికి శ్రీ ధానితాంజాన్ ఇషిబషీ అధ్యక్షత వహించారు. చైనాను గురించేముందు ఇతరరాజ్యాలను, సమితిని సంప్రదించాలని వీరు నిశ్చయించారు.

విదేశీ వ్యాపార సంస్థల్లో ఉద్యోగులు

భారతీయుల సంఖ్య పెరుగుతోంది

న్యూఢిల్లీ, డిశంబరు 26: దేశంలోని విదేశీవ్యాపారసంస్థలలో ఉద్యోగాలను భారతీయులు చెయ్యడాన్ని గూర్చి మన సంతృప్తికరంగా సాగుతున్నట్లు, ఆ కంపెనీలు తెలియజేస్తున్న వివరాలను బట్టి తెలుస్తున్నది.

1956 జనవరినాడు వీరు సమర్పించిన లెక్కల ప్రకారం 1000 రూపాయలు ఆపైన జీతం ఆర్జిస్తున్న భారతీయుల సంఖ్య, విదేశీయుల సంఖ్య అతి పూర్వంకంటే అధికంగా వుంది. బదే 1955 లెక్కలతో పోలిస్తే మాత్రము విదేశీ ఉద్యోగుల సంఖ్య తగ్గి వుంది. 1954 లో ఇట్టి జీతాలు సంపాయించే విదేశీయులసంఖ్య 677% వుండేది. 1955 లో ఆ శాతం 63 కు పడిపోయింది. 1956 లో 58.4 గా మాత్రం వుంది. ఈ తగ్గడం యాజమానిక శాఖలలో బాగా తగ్గింది. సాంకేతిక శాఖలలో అంతగా తగ్గలేదు.

1000-1500 జీతాలవర్గంలో ఇప్పుడు శ్వేతంతులకన్నా అధికంగా భారతీయులున్నారు. 1954 లో 54 9% మాత్రం వుండేవారు. 1955 లో వీరి సంఖ్య 61.8% కు పెరిగింది.

1501-3000 జీతాల వర్గంలో 1/8 వంతు ఉద్యోగాలు ఇప్పుడు భారతీయుల పరంగా వున్నాయి. 1954 లో 28% మాత్రం వీరు వుండేవారు. 1955 ఈ శాతం 27 4 కు పెరిగింది.

3 వేల రూపాయల పైన జీతాలున్న ఉద్యోగులలో 1/10 వంతు ఇప్పుడు భారతీయులు. 1954 లో వీరి శాతం 6.5 గా వుండేది. 1955 లో 7.9 కి ఇది పెరిగింది.

తక్కువ జీతాల ఉద్యోగాలలో గూడా ఇప్పుడు విదేశీయుల సంఖ్య తగ్గిపోతోంది. అయితే అసలు సంఖ్య మాత్రం పూర్వకన్నా పెరుగుతూ వుంది. 1954 లో ఈవ్యాపార సంస్థలలో మొత్తం 1541 మంది విదేశీయులైన ఉద్యోగులు వుండేవారు. 1955 లో వీరిసంఖ్య 1711 కు పెరిగింది. 1956 లో ఈసంఖ్య 2017 అయింది. ఇటు మొత్తం అన్ని కంపెనీలలోను కలిపి పెద్దదిన్న ఉద్యోగాలలో 6566 మంది విదేశీయులు వున్నారు. ఇందులో 87 6% బ్రిటిష్‌వారు; 80 9% అమెరికన్‌లు బ్రిటిష్ వారైన ఉద్యోగుల సంఖ్య తగ్గుతూవుంటే, అమెరికన్ ఉద్యోగుల సంఖ్య హెచ్చుతోంది. 1954 లో 227 మంది అమెరికన్‌లు ఈదేశంలో ఉద్యోగం చేస్తూవుండేవారు. 1955 లో వీరిసంఖ్య 259 అయింది. స్విస్ జాతీయులైన ఉద్యోగుల సంఖ్యమాత్రం పడిపోతుంది. 1954 లో వీరు 121 మంది దాకా వుండేవారు 1956 లో 108 మంది అయినారు.

హోటలు కంపెనీలు, వారకంపెనీలు, బ్యాంకింగు కంపెనీ 1000 రూపాయలపై జీతాల వర్గంలో విదేశీయులను అధికంగా నియమిస్తున్నారు. ఈ ఉద్యోగాలలో బ్రాదాపు శ్వేతులు విదేశీలను బదులుతున్నారు.

పూర్తిగా భారతీయులకే ఉద్యోగాలు ఇస్తున్న విదేశీకంపెనీలు ఈ దేశంలో 70 దాకా వున్నాయి. ఇంకా 146 కంపెనీలు గూడా ఇటువంటివి వున్నాయిగాని, వారి లెక్కలు ఇంకా అందలేదు. వాటిని తయారుచేసి పంపించవలసిందిగా ప్రభుత్వం కోరుతోంది.

బర్మా, తాయ్ బియ్యానికి పాకిస్తాన్ ప్రయత్నం

కరాచీ, డిసెంబరు 25: బర్మా, తాయ్‌లాండ్‌ల నుంచి బియ్యం కొనుక్కోడానికి పాకిస్తాన్ వ్యాపార ప్రతినిధులను పంపుతున్నది. వారికి వార అమ్మి బియ్యం కొనడానికి వీరు ప్రయత్నిస్తారట.

ఉద్యోగుల భవనాల నమూనాల మార్పు

ఖర్చుతగ్గింపుకు, వసతి పెంపుకు ప్రయత్నం

హైదరాబాదు, డిసెంబరు 26: రహదార్ల మంత్రి శ్రీ యం. నరసింగరావు, ఇవ్వాళ పచిలాలయలో పబ్లిక్ వర్క్స్ కార్యదర్శి శ్రీ వి. కె. రావు, భవనాల చీఫ్ ఇంజనీరు శ్రీభాలప్రసాదుతో, ప్రభుత్వోద్యోగుల భవనాల నమూనా మార్పుగురించి చర్చించారు. ద్వితీయ శ్రేణి సూపరింటెండెంటులకు ఇచ్చే రెండు గదుల మధ్య పడవ ఏర్పాటుచేసి రెండుగదులు ఉపయోగపడేట్లు చేయాలని ఆలోచించినట్లు, ప్రథమ శ్రేణి సూపరింటెండెంటులకు ఏర్పాటు చేస్తున్న పై అంతస్తుకు బారి క్రింది భాగంలో వున్నవారికి ప్రతిబంధకం గాకుండా వుండేటట్లు నమూనా ఏర్పాటుచేసే విషయం చర్చించినట్లు తెలుస్తోంది.

ఈ మార్పులవల్ల ప్రథమశ్రేణి సూపరింటెండెంటులకు ఇప్పుడు కొంత ఖర్చు తగ్గి, రెండవ శ్రేణి ఉద్యోగుల వసతిలో మిగులు వుంటుందట. ఈ అంశాలలో ఆర్థిక శాఖ పరిశీలన అయినతరువాత నిర్ణయం ఖాయం చేస్తారు.

జర్మనీ ఏకీకరణ సమస్య

నెహ్రూ రాకపై ప్రజల ఆసక్తి

బాన్, డిసెంబరు 26: డసెల్‌డార్ఫ్‌లో భారతప్రధాని శ్రీ నెహ్రూ ఆగమనంలోపం పశ్చిమ జర్మనీ రాజకీయవాదులూ ప్రజలూ అత్యంత ఆసక్తితో నిరీక్షిస్తున్నారు.

దాదాపు గంటసేపు పశ్చిమ జర్మనీ ప్రధాని శ్రీ అడెనావర్‌తో శ్రీ నెహ్రూ జరిపే చర్చలవల్ల వెంటనే ఫలితాలు కనపడకపోవచ్చు.

కాని ఈ తరుణంలో శ్రీ నెహ్రూ ఆగమనంలో ఒక ప్రత్యేకత ఉంది.

పశ్చిమ జర్మనీ ప్రధాని శ్రీ అడెనావర్ ఇంతివరకూ అట్లాంటిక్ సంధి ఆధారంగా తమ విదేశాంగవిధానం నిర్వహించుకుంటూ వచ్చారు. సూయజ్ పై దురాక్రమణతో అట్లాంటిక్ కూటంలో వారి విశ్వాసం కొంత భంగపడింది.

జర్మనీ ఏకీకరణ సమస్యను పశ్చిమ రాజ్యసమితి చర్చించాలని ఇటీవల శ్రీ అడెనావర్ ప్రకటించడం యూరప్‌లో సందేహం కలిగించింది. శ్రీ అడెనావర్ విదేశాంగవిధానంమారుతుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

అంతర్జాతీయ విధానాలు పరిణామదశలో ఉన్నాయని శ్రీ అడెనావర్ శుక్రవారంనాడు విలేకరుల గోష్ఠిలో అన్నారు.

వైగా సూయజ్ హంగరీలపై అవలంబించిన విధానాలవల్ల శ్రీ నెహ్రూ పరపతి పశ్చిమ జర్మనీలో అపారంగా పెరిగిపోయింది. అమెరికాలో శ్రీ నెహ్రూపట్ల ఆదరం మాసి పశ్చిమ జర్మనీ పత్రికలు ఆశ్చర్యం ప్రకటించాయి.

ఆదర్శం వాస్తవికత సమన్వయించుకున్న శ్రీ నెహ్రూ ఎక్కడ అన్యాయం పరపీడన ఉన్నా ప్రతిఘటించగలరని అమెరికను గ్రహించారని ఒక బాన్ పత్రిక వ్రాసింది.

యూరప్ మధ్య తటస్థ ప్రాంతం

రష్యా నిరాయుధీకరణ ప్రతిపాదనలకు అమెరికా ఏమి సమాధానం ఇస్తుందో అని పశ్చిమ జర్మనీ చాలా ఆత్రుతతో గమనిస్తున్నది. అట్లాంటిక్ రాజ్యవర్గం, కమ్యూనిస్టు రాజ్యవర్గాల పరిహద్దులలో అటూ ఇటూ మొత్తం వెయ్యి మైళ్ళ మేర వైమానిక పరిశీలనకు ఏర్పాటుచెయ్యాలని రష్యా ప్రతిపాదించింది. అంటే ఇందులో జర్మనీ చేరుతుంది.

ఉభయ రాజ్యవర్గాలమధ్యా తటస్థ ప్రాంతం కొంత మేర నిర్మించాలనే అభిప్రాయం అమెరికాలో బలపడుతోంది. దీన్ని గురించి, జర్మనీ ఏకీకరణ సమస్య గురించీ శ్రీ అడెనావర్ శ్రీ నెహ్రూతో సూటిగాడగలరని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

శ్రీ నెహ్రూ ఇవాళ సాయంకాలం లండన్‌కు బయలుదేరుతున్నారు. శుక్రవారం సాయంకాలం 5 గంటలకు లోండాయి చేరుకుంటారు. అక్కడ ఒక గంటఉండి ఢిల్లీకి బయలుదేరి వెడతారు.

శ్రీ నెహ్రూ ఢిల్లీ చేరగానే పైనా ప్రధానితో నూ, జనవరి 26 వ భారత రిపబ్లిక్ వార్షికోత్సవాలకు ఢిల్లీ రావున్న రష్యాదేశ రక్షణ మంత్రి మార్షల్ జుకోవ్‌తోనూ చర్చలు జరుపుతారు.

ఎలల్లభోగట్టామద్రాసులోనే లభించింది

(1 వ పేజీ 2 కాలం తరువాయి)

లించటమే ఇందులోవున్న పద్దల్లా"

శ్రీ పటాస్కర్ ఇవ్వాళ రాత్రి బయలుదేరి బొంబాయి మీదుగా ఢిల్లీ వెడతారు.

నిన్న మధ్యాహ్నం శ్రీ యం. వి. శివజ్ఞానగ్రామణి, తమిళ రాజ్యసంఘ ప్రతినిధులు కొందరు శ్రీ పటాస్కర్‌ను రాజ్ భవన్‌లో కలుసుకొని ఆంధ్ర రాష్ట్రంలోని చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు చెందిన ఏడు తాలూకాల భవిష్యత్‌ను పరిశీలించవలసిందనికోరారు. శ్రీ పటాస్కర్ రాయబార వర్గ సభ్యులు శ్రీ కె. వినాయకం, శ్రీ కె. యం. పరీఖ్, శ్రీ కె. యస్. కృష్ణమూర్తి చెప్పింది విని ఈ తగాదాను శీఘ్రంగా పరిష్కారం చేయవలదామని చెప్పారు.

తంతి తపాల సిబ్బంది స్థితిగతుల పరిశీలన

సలహా సంఘాన్ని ఏర్పాటు చేస్తామని కేంద్రమంత్రి ప్రకటన

శాఖ సామర్థ్యం పెంచేందుకు ఒక విచారణ సంఘం కూడా ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెం 27: తంతి తపాలాశాఖసిబ్బంది జీవన పరిస్థితులు, ఉద్యోగ పరిస్థితులు, అభివృద్ధి చేసేందుకు, శాఖలో పని బాగా సాగేందుకు ఒక సలహా సంఘం ఏర్పాటుచేసే ఆలోచన వున్నది. పనివారి నుంచి ఇతోధిక సహకారం పొందుతూ, దైనందిన కార్యకలాపాలతో మరింత సన్నిహిత సంబంధాలు వారు పెట్టుకునేలా చేయడానికి, తగు మార్గాలు కూడా యీ సంఘం అన్వేషిస్తుంది. తంతి తపాలాశాఖలోనే యీ సలహా సంఘం ఏర్పాటు చేస్తారు.

కేంద్ర తంతి తపాలా మంత్రి శ్రీ రాజబహదూర్ నేడు తంతి తపాలాశాఖ సిబ్బంది జాతీయ సమాఖ్య ప్రతినిధి మండలి ద్వితీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ యీ విషయాలు తెలియజేశారు.

ప్రస్తుతం తంతి శాఖ ఎలా పని చేస్తున్నదో పరిశీలించడానికి ఒక విచారణ సంఘాన్ని నియమించనున్నట్లు కూడా తెలిపారు. ఇతర అంశాలతో బాటు సిబ్బందికి సంబంధించిన సమస్యలను కూడా యీ సంఘం పరిశీలించగలదని ఇల్లడించారు.

సమావేశం సికింద్రాబాదులో బాలభటుల ప్రధాన కార్యాలయ భవనంలో జరిగింది. శ్రీ వి. జి. కార్వీ అధ్యక్షత వహించారు.

సిబ్బందికి కల్పించే సౌకర్యాలు

సిబ్బందికి ప్రభుత్వం కలుగజేయదలచిన సౌకర్యాలు వివరిస్తూ మంత్రి ఇలా చెప్పారు.

"లక్నో, బెంగుళూరు, తిరుచిరపల్లి కొన్నూరు, జాగపూరు, పూనా, అహమ్మదాబాదు; పాట్నా, లలో తంతి తపాలా సిబ్బంది సౌకర్యార్థం చికిత్సా కేంద్రాలు నెలకొల్పే వుద్దేశం వున్నది. ఇదివరలో నియమించిన మూడు సంఘాలు చేసిన సిఫార్సులపై తుది నిర్ణయాలు చేసుకోవడానికి వ్యవధి వున్నది. బహుశా మార్చి అఖరులోగా నిర్ణయాలు వెలువడవచ్చు! దినసరి స్వదేశీ సంస్థానాలలో పనిచేసిన జారీ సమస్యలు చాలా వరకు నిరయమైనవి. తతిమ్మా వారిని రెండు మూడు నెలలలో పరిష్కార మవుతాయి"

సిబ్బంది సంఘాలు

సిబ్బందికి చెందిన ఒక సంఘసభ్యులకు మరో సంఘంలో కార్యకర్తలుగా చేరనివ్వాలన్న మా కోరికను ప్రభుత్వం ఆమోదించాలని నిశ్చయించింది."

"సహాయ తనిఖీ ఉద్యోగుల శాఖ ఏర్పాటు చేసి ఆలస్యాన్ని నివారించారు. ఎందుకంటే దీనివలన క్రింది ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలు తగ్గిపోతాయి."

"ఉద్యోగగిత్యా నష్టపడిన వారి బంధువులకు తంతి తపాలాశాఖలో మానవకారుణ్య దృష్టితో ఉద్యోగం ఇవ్వాలని, తిదనుసరించగా నిబంధనలు సవరించాలని పరిశీలిస్తున్నాం."

ఒకేసంఘమైతే మేలు

సిబ్బందికి చెందిన సంఘాలు ఏ లీగ పైన ఒకే సంఘం ఏర్పరచుకున్నందువలన నిర్ణయాలు త్వరగా చేయడానికి వీలవుతున్నది. స్వాతంత్ర్యం సిద్ధించి నప్పటినుంచి ప్రభుత్వం కోట్లకొలది రూపాయల ఖర్చుతో మౌలికీకరణలు జరగాలి చేయడానికి కృషిచేస్తూనే వున్నది. ప్ర

రైలు ప్రమాదం విచారణ

[illegible] రెవ కాలం తరువాయి

[illegible], ఇంజన్‌లో కంతంలో తు[illegible] వచ్చింది. ఓగంట తరువాత ఛాతీ [illegible]మాణం వరకూ నీరు తిగింది. ప్రమాదం [illegible]న తరువాత ఇంజన్ లైటును ఆర్పి[illegible]లేదు. అసలు అలైటు సంగతే [illegible]మంతో లేదు. మరో దెబ్బతిన్న [illegible]తెనవద్ద కాపలా ఉన్న విషయం తెలియదు. ఇందావరగర్ వద్ద ఇంజన్ లైట్ బల్బును మూరుద్దామనుకొన్నాను. ఎందుచేతనంటే కొద్దిదూరం వరకే [illegible]నికాంతి ప్రసారం జరుతోంది. అంతే కాని లైటుమందంగా వెలగడంలేదు. ఈ వేడ్‌లైట్ బల్బులు రెండు అద్దంగా బాగద్ది ఉన్నాయి. బాలసు టెలిగ్రాఫ్ స్తంభాల మేరలో ప్రమాదం తలిపే గుర్తు ఏమీ కనుపించ లేదు రైలు సామాన్య వేగం గంటకు నలభై మైలు ఈ జడచర్ల నుంచి మహాబూబ్ నగరం వెళ్లడానికి సహా అయితే ఇరవై నిమిషాలు పడుతుంది. ప్రమాదం జరిగిన తరువాత ఘటన సమయం వరకూ నీరు తిగింది. ప్రమాదం [illegible]న తరువాత ఇంజన్ లైటును ఆర్పి[illegible]లేదు. అసలు అలైటు సంగతే [illegible]మంతో లేదు. మరో దెబ్బతిన్న [illegible]తెనవద్ద కాపలా ఉన్న విషయం తెలియదు. ఇందావరగర్ వద్ద ఇంజన్ లైట్ బల్బను మూరుద్దామనుకొన్నాను. ఎందుచేతనంటే కొద్దిదూరం వరకే [illegible]నికాంతి ప్రసారం జరుతోంది. అంతే కాని లైటుమందంగా వెలగడంలేదు. ఈ వేడ్‌లైట్ బల్బులు రెండు అద్దంగా బాగద్ది ఉన్నాయి. కాలసు టెలిగ్రాఫ్ స్తంభాల మేరలో ప్రమాదం కలిగిన

ప్రకటన

"ఫోనిక్స్" పంకాలు తయారుచేసే

ఇంజనీరింగ్ వర్క్స్ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, కలకత్తావారు

పంతో పూర్వకముగా తెలియపరచున దేమన

మెసర్స్. సియెన్సీ అండ్ కంపెని

55, అంకర్సన్ వీధి, మద్రాసు - 1.

వారిని మద్రాస్ స్టేట్ & ఆంధ్రప్రదేశ్‌కు ఏజంట్లుగా నియమించబడివున్నారు

డిస్ట్రిబ్యూటర్లు:

మధురై, రామనాడ్, తిరునల్వేలి, కన్యాకుమారికి: సెల్లయ్ ట్రేడింగ్ కంపెనీ, తంజావూరు, కరైకాల్‌కు: సెల్వా ఎలెక్ట్రికల్ స్టోర్స్, కోయంబత్తూరు, సేలంజిల్లాలకు: మన్నుగం అండ్ కంపెనీ, పాండుచ్చేరికి: గుడ్‌మన్ అండ్ కో.,

మాన్యుఫాక్చరర్ల రెప్రజెంటేటివ్:

శ్రీ ఎస్. ఆర్. స్వామినాథన్, 20 సోలై అమ్మన్ కోయిల్ వీధి, మద్రాసు7.

Kirloskar

ఇనుప నేగులు

అనేక విధములు దొరకును

THAKORE

కిరలోస్కర్ నేగులు ఈదేశమందట ప్రఖ్యాతము చందినవి. వాటి మ్మిదిము బహు రాదుర్యము గాను, శాస్త్ర రీతిగా నిర్మించబడి యుండటవల్ల, అనేక సంవత్సరముల వరకు ఉపయుక్తములుగా ఉన్నవి.....

కిరలోస్కర్ బ్రదర్స్ లి., కిరలోస్కర్ వాడి సతారా జిల్లా.

అంతకంతకు అధికంగా గిరాకీ

INDIAN CABLE

PARAMITE

పారమైట్

రబ్బర్ ఇన్‌సులేటెడ్ కేబిల్సు

ఇండియన్. బ్రిటిష్ స్టాండర్డ్ స్పెసిఫికేషన్ల ప్రకారం 30 సంవత్సరాలుగా భారత ప్రభుత్వమునకు సప్లయి చేసుకుంటున్నది.

బొంబాయిలో 1920 లో స్థాపింపబడినది.

ఇండియన్ కేబిల్ కంపెని లిమిటెడ్

దిగువ కంపెనీకి ఇండియాలో ప్రతినిధులు:

బ్రిటిష్ ఇన్‌సులేటెడ్ క్యాలెండర్స్ కేబిల్సు లిమిటెడ్,

హెడ్డాఫీసు: 8, హేర్‌స్ట్రీట్, కలకత్తా. ఫ్యాక్టరీ: తాతానగర్.

బ్రాంచీలు: అహ్మదాబాద్, అంబాలా, బెంగుళూరు, బొంబాయి, కోయంబత్తూరు, జమ్‌షెడ్‌పూర్, కాన్పూర్, మద్రాసు, నాగపూర్, న్యూఢిల్లీ, సికింద్రాబాద్.

FDS 35PV

బి.ఐ.ఛోల్

మాత్రలు

ఆరోగ్యముగా నుండుటకు

కాలేయమును శుభ్రపరచి సరియైన పద్ధతిలో నుంచును

ఆంత్రమును క్రమ పద్ధతిలో పెట్టును

బెంగాల్ ఇమ్యూనిటీ

ఆంధ్రదేశ డిపో హోల్డర్లు:

హెల్త్ ఇండియా కెమికల్ & బయలాజికల్ ఏజన్సీ, మెయిన్ బజార్, బెజవాడ, (ఆంధ్ర.)

మద్రాసుకు డిపో హోల్డర్లు:

మహేంద్ర & కంపెనీ, 161, వైనియుప్పనాయక్ వీధి, మద్రాసు-3.



ఆంధ్ర క్రికెట్ సంఘం-గుంటూరు-ఉత్తరప్రాంతం దక్షిణప్రాంతం ఆడినప్పుడు: కూర్చున్నవారు ఎడమనుంచి- బి. జగన్నాథ్, టి. రత్తయ్య (కేంద్రప్రాంత కార్యదర్శి), బి, వి. రామానుజం (ఉపాధ్యక్షుడు), డా॥ సి. రామదాసు (కోశాధిపతి), వి. యల్. మంత్రేకర్ (శిక్షకుడు), యం. వీరాస్వామి (ఉపాధ్యక్షుడు), కె. వేణుగోపాలరావు (గుంటూరు డి. యస్. పి.), శ్రీమతి వేణుగోపాలరావు, పై. అబద్దయ్య, జె. వి. యస్. ధర్మారావు (దక్షిణప్రాంత కార్యదర్శి), వెంకటగిరి కుమారరాజా (దక్షిణప్రాంత జట్టునాయకుడు), గోపాలరాజు (ఉత్తరప్రాంత జట్టునాయకుడు), భాస్కరం (ఉత్తరప్రాంత కార్యదర్శి).

శ్రీ దలైలామాకు గురజాల స్టేషన్‌లో, విజయవాడ రైల్వేమండల సూపరింటెండెంటు శ్రీ యం. యస్. మూర్తి స్వాగతం.



ఇటీవల మద్రాసులో దక్షిణదేశ ముస్లిం మహాసభ జరిగింది. విద్యాశాఖ శాఖలో మంత్రి డా॥ సయ్యద్ మహమూద్, శ్రీ అహమద్ సయద్ ఖాన్, శ్రీ ఉస్మానలీఖాన్ ప్రభృతులు పాల్గొన్నారు.

దేశీయ, విదేశీయ వైద్యాల సహజీవనం

పరిశోధనలో ఆధునిక విజ్ఞానం తోడ్పడాలని బూర్గుల విజ్ఞప్తి

తిరువనంతపురం, డిసెంబరు 26: ఆధునిక వైద్యవిధానానికీ దేశీయ వైద్యవిధానాలకూ మధ్య సహజీవనం సాధించాలనీ, ఆయుర్వేదాది దేశీయ వైద్యవిధానాల, ఔషధాల పరిశోధనలో ఆధునిక విజ్ఞాన అనుభవాన్ని వినియోగించాలనీ, కేరళ రాష్ట్ర గవర్నరు శ్రీ బూర్గుల రామకృష్ణరావు 33 వ అఖిలభారత వైద్య సమావేశం ప్రారంభోత్సవంలో విజ్ఞప్తి చేశారు.

వేలాది సంవత్సరాలుగా ప్రజల ఆదరం పొందుతూ వచ్చిన ఆయుర్వేదం మొదలైన దేశీయ వైద్య విధానాలు బొత్తిగా శాస్త్రసమ్మతి మైనవి కావని ఎందుకూ పనికి రానవనుకోడం సమ్మతగనిదని శ్రీ బూర్గుల అన్నారు.

ఆయుర్వేదం అంటే తీర్థాలాలు చేసి పైపైకి పానుభూతి చూపడం చాలదన్నారు. పరిశోధనకు ఆధునిక విజ్ఞాన శాస్త్రజ్ఞులు శ్రద్ధవహించడం అవసరం.

శాస్త్రవిహితంగా పరిశీలించకపోతే ఒక వైద్య విధానం పనికి రాదని కొట్టిపారెయ్యడం శాస్త్రవ్యతిరేకానికి విరుద్ధం.

ప్రణాళికలో ప్రజారోగ్యంకోసం తలపెట్టిన కార్యక్రమాలు సరిచేరాలంటే, అది ప్రభుత్వానికి వైద్యుల సహకారంపై ఆధారపడివుంటుంది.

ఆహ్వాన సంఘాధ్యక్షులు డా॥ సి. ఒ. కరుణాకరన్ ఆయుర్వేదం అంటే తమకు విరోధం ఏమీ లేదన్నారు.

అయితే దాని సంఘ సూచనలను అమలు జరిపేముందు, వైద్య శాస్త్ర ప్రమాణాలు తీర్చిచూసుకోవలసి వుంటుందని అన్నారు.

సమావేశ అధ్యక్షులు డా॥ సి. యస్ ఠాకర్ ప్రజారోగ్య కార్యక్రమాల అమలుకోసం ప్రజలలో పెద్ద యెత్తున ఆరోగ్య విద్య వ్యాపింప చెయ్యడం అవసరమంటూ, ఇందులో తమ సహకారం సహకరిస్తుందన్నారు. ద్వితీయ ప్రణాళికలో కార్యక్రమం శాస్త్రీయ దృక్పథంతో నిర్ణయించిన దన్నారు. అయితే వైద్యులకు గ్రామీణ ప్రజలతో సన్నిహితసంబంధాలు కుదరడం అవసరం అన్నారు.

రెండో ప్రణాళిక అమలు జరపడానికి కావలసిన 90 వేలమంది వైద్యులలో ఇప్పుడు 70 వేల మంది ఉన్నారు.

దేశం అంతటికి ఉన్నత ఉద్యోగాలు

అందుబాటులో ఉన్నవారిని దేశానికి చక్కగా ఉపయోగపడేలా వినియోగించుకోవాలి. ఇందుకోసం భారతదేశానికంతటికీ ఉన్నత ఉద్యోగాల శ్రేణి అవసరం అన్నారు.

ఇంతవరకూ మీరు పనిచెయ్యని దేశీయ వైద్య పరిశోధనకు అపారంగా ధనం ఇచ్చి, ఆధునిక వైద్యపరిశోధనకు రు 4 కోట్లు మాత్రమే కేటాయించడం న్యాయం కాదన్నారు.

అయితే అదనపు ఆయుర్వేద కళాశాలలు 255 ఆస్పత్రులు స్థాపించడం అవివేకం అన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో వైద్యానికి కేటాయించిన ధనం బొత్తిగా తక్కువ అన్నారు. వైద్యులకు ఆకర్షణీయమైన జీతాలు, రవాణా సదుపాయాలు వగైరా ఇస్తే, వారు పల్లె ప్రాంతాలలో పనిచేస్తారన్నారు.

ప్రభుత్వ భీమాపథకం క్రింద కార్మికుల వైద్య సదుపాయం విషయంలో వైద్య సంఘాలు వైద్యులు, కార్మిక సంఘాల సహకారం కావాలన్నారు. కార్మికుల కుటుంబాలకు ఇచ్చే వైద్య సదుపాయం బొత్తిగా పరిమితం కాకుండేలా అవసరమైతే ఇంకా ఎక్కువ డబ్బు ఖర్చుపెట్టవలసి వస్తుందనీ, ఇందుకు ప్రభుత్వం సహకరించాలనీ అన్నారు.

డంకల అవసరం

చికిత్సలు రాగలవని హెచ్చరించారు.

వైద్యం, ప్రజారోగ్యం ఒక అధికారి హస్తంలో ఉండడం అవసరం అని డా॥ ఠాకర్ సూచించారు.

వైద్యులు సాంఘిక సేవా రాజకీయాలలో తగిన శ్రద్ధ తీసుకోవడంలేదని వారు విచారించారు.

ఈ సమావేశం సందర్భంలో ఏర్పాటయిన వైద్య ప్రదర్శనకు ప్రారంభోత్సవం జరిపిన డా॥ యస్. వి. పెన్ దేశీయ ఔషధాలు ఎంతో ప్రయోజనకరమైనవనీ, వానిని పరిశోధించాలనీ అన్నారు.

పాక్ సరిహద్దున బందిపోట్ల వధ

జైపూర్, డిశంబరు 26: పాకిస్తాన్ సరిహద్దు సమీపంలో నిజాలూర్ జిల్లాలో రాజస్థాన్ పోలీసులతో జరిగిన ఘర్షణలో ముగ్గురు బందిపోటు దొంగలు మరణించారు. ఈ ముగ్గురిలోనూ ఒకమహిళకూడా ఉంది. మరో ఇద్దరు బందిపోటు దొంగలు పాకిస్తాన్‌కు పారిపోయారట. చనిపోయిన వారి పేర్లు; కనియ, చెలియ, దంప.

ఈ ముఠాలో నలభైమంది వరకూ ఉన్నారని, వీరు బొంబాయి రాజస్థాన్‌లకు చెందిన ఐదుగురు పోలీసులను దంపారనీ తెలుస్తోంది.

కొండజాతిలో చైనా ప్రధాని చేరిక

లాహోర్, డిసెంబరు 26: పాకిస్తాన్ వాయవ్య సరిహద్దు రాష్ట్రంలోని యూసఫ్‌జాయ్ అనే కొండజాతిలో సభ్యునిగా చైనా ప్రధాని చౌఎన్ లై చేరారు. ఈ జాతి అధినేత హోతీ నవాబ్ చైనా ప్రధాని తలపై ఒక తలపాగ పెట్టారు.

నాలుగువందల సంవత్సరాల లోగా ఈ కొండజాతిలోనికి చేరిన మొట్టమొదటి విదేశీయుడు శ్రీ చౌ, ఈ సంఘంలో ఇంతవరకూ చేరిన వారిలో ఆఖరివాడు మొగల్ పాదుషా అయిన షాజహాన్.

ఈ చేరడానికి అవసరమైన తతంగం పూర్తి అయ్యాక పశానులలో ఒక డైనందుకు ఎంతో సంతోషిస్తున్నానని శ్రీ చౌ అన్నారు. ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

లోక్‌సభకు గుజరాత్ అభ్యర్థులు

ఢిల్లీ, డిశంబరు 25: కేంద్రమంత్రి వర్గంలోని మొరార్జీదేశాయ్, ఖండూభాయ్ దేశాయ్, యం. యం. పాలను తిరిగి లోక్‌సభకు అభ్యర్థులనుగా కాంగ్రెసు కేంద్ర ఎన్నికల సంఘం తప్పకుండా నియమిస్తుందని తెలుస్తోంది.

గుజరాత్ నుండి లోక్‌సభకు పోటీ చేసే వారిలో శ్రీమతి మణిబెన్ పటేల్, శ్రీ బల్వంతరాయ్ మెహతా ఉంటారనికూడా తెలుస్తోంది. పూర్తి అధికార జాబితా ఒకటి, రెండు రోజులలో విడుదల చేస్తారు.

సహకారశాఖ డిప్లొమా పరీక్షల ఫలితాలు

హైదరాబాదు, డిసెంబరు 26: అక్టోబరులో ఇక్కడ జరిగిన సహకార తిరగతులకు సంబంధించిన డిప్లొమా పరీక్షలో దిగువ సంఖ్యలుగల అభ్యర్థులు వుత్తీర్ణులైనారు.

ద్వితీయశ్రేణి: 5 9 15 40 58.

తృతీయశ్రేణి: 7 8 10 13 16 28 39 46 52 56 59.

గ్రూపులు పూర్తిచేసిన ఉత్తీర్ణులు

2 27 33 35 51 62 66 67.

గ్రూపులలో వుత్తీర్ణులు

1 ఎ బి 6 ఎ 11 ఏ బి సి 12 ఏ 14 ఏ బి 18 ఏ బి డి 19 ఎ సి 21 ఎ బి డి 22 ఎ డి 23 బి డి 24 ఏ 25 ఏ సి డి 26 ఏ సి డి 30 ఏ బి డి 31 ఎ బి డి 32 ఎ బి డి 34 ఎ 36 ఎ డి 37 ఎ బి 38 ఎ బి డి 41 బి డి 42 ఎ బి డి 43 ఎ డి 44 ఎ డి 45 ఎ 47 ఎ డి 49 ఎ 50 ఎ 54 ఎ బి డి 56 బి 57 ఎ బి 58 సి 60 ఎ బి 61 ఎ 65 ఎ డి 68 ఎ.

నాగా ప్రాంతంలో వైద్య సౌకర్యాలు

భారత సైన్యం కృషి

న్యూఢిల్లీ, డిశంబరు 25: నాగా ప్రాంతంలో పరిస్థితులు సామాన్య స్థితికి వస్తూవుండటంతో, అధికారులు శాంతియుతంగా వున్న నాగజనం పునరావాసం నిమిత్తం తగిన దర్యలను అవలంబిస్తున్నారు. వారి కష్టాలను తీర్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

ఈ ప్రాంతంలో సాగిన అరాజకం వల్ల, ప్రజలు పీడితులై, వైద్య సౌకర్యాలు లభించక నానాబాధలూ పడవలసి వచ్చింది. ఇప్పుడు ఆ బాధను నివారించడానికి అధికారులు పూనుకుంటున్నారు ప్రస్తుతం ఈ ప్రాంతంలో సైన్యం తాలూకు 6 వైద్యబృందాలు పని చేస్తున్నాయి. రోగాలు వ్యాప్తి చెందికుండా తగు కట్టుదిట్టాలు చేస్తున్నాయి. ఒక్క సెప్టెంబరు, అక్టోబరు నెలల్లోనే 8500 మంది నాగులకు వీరు వైద్యం చేశారు.

ఈ ప్రాంతంలో మలిజ్వరం, రక్తవిరోచనాలు, నీళ్ళ విరోచనాలు, కాలా ఆజార్, పాండురోగం మొదలైన జబ్బులు అధికంగా వ్యాపించివున్నాయి. ఇప్పుడు అక్కడికి మందులు మాత్రమేగాక, పాలపిండి, తేయాకు, పంచదార, బియ్యం, బట్టలు, మొదలైన వాటినికూడా పంపిస్తున్నారు.

అఖిలభారత వైద్య సంఘ కార్యవర్గం

తిరువనంతపురం, డిశంబరు 25: అఖిలభారత వైద్యసంఘ కేంద్రమండలి 1956-57 సంవత్సరానికి ముఖ్య కార్యదర్శిగా డాక్టర్ ఎ. పి. మిత్రా (ఢిల్లీ)ను ఎన్నుకొన్నారు.

ఈ సంవత్సరం ఈ సంఘ అధ్యక్షుడు డాక్టర్ డి. ప్రాకర్ (బొంబాయి). ఉపాధ్యక్షులుగా డాక్టర్ ఆర్ ఎ. భగవత్ (ఇందోర్), ఆర్. జిగౌలతియా (ఢిల్లీ), యస్. కె. గోష్ (కలకత్తా) వ్యవహరిస్తారు.

ఈ సంఘ పత్రిక సంపాదకుగా డాక్టర్ పి. కె. గుహ ఎన్నికయ్యారు.

13 గురు దొంగల అరెస్టు

కల్యాణ్, డిశంబరు 25: ముంబాయి, లఖ్నో, ఇందోర్, అహమ్మదాబాద్ మొదలైన వివిధ ప్రదేశాలలోనున్న దొంగలముఠాలకు చెందిన 13 మంది పోలీసులు ఈ నగరంలో అరెస్టుచేశారు. ఇంటి తాలుపులను బద్దలుగొట్టి కిటికీలు, కొంత దొంగిలించిన ఆస్తి స్వాధీనపరచుకొన్నారు.

పార్క్ ఫేర్, & ఎగ్జిబిషన్ 1956-57

మద్రాసు - ఎస్. ఐ. ఎ. ఎ. గ్రౌండ్స్.

కళలు, సైకిల్, రిక్షా మరియు పరుగు పందెములు, పర్కా! మోడి, బొంబాయి నృత్యము, చిత్రకళా ప్రదర్శనములు వగైరాలు!

శకుంతలా ఆర్ట్ హాల్‌లో

28-12-56 శుక్రవారం సా. 6 గంటలకు

కుమారి మధురం అండ్ చంద్రన్ పార్టీ

ప్రాచ్య నృత్యములు ప్రదర్శింతురు.

మరియొక మొదటి రకం

ఎలెక్ట్రానిక్

పవర్ మైక్‌నకు నిజమైన

పోటీ

అవసరమైన చోట వాడవచ్చును

"ఎన్నికల ప్రచారానికి అద్భుతమైంది"

తూణంలో వాడేందుకు సంసిద్ధంగా వుంటుంది

పొదుపైనది

ట్యూబులు అవసరం

ఎవి ప్లగ్ అక్కర్లేదు ఇన్‌స్టాల్ చేయు అవసరం లేదు.

తేలికగా మోసికొని పోతగింది

1.5 స్టాండర్డ్ వోల్ట్

టార్చి సెల్సుతో పనిచేయును.

మెట్రో ఫోన్ లక్షణములు

స్విచ్చితో తయారైంది.

చిన్నది తేలికైంది -

ప్రస్తుత శబ్దంగల దూరశ్రవణ యంత్రం

* మట్టపమైనది * సులభంగా తీసికొనపోవచ్చు: * పొదుపైనది * శ్రమనియ్యనిది * పవర్ మైక్‌లో పోటీబడదగింది. * ఆంప్లిఫైయర్ లేని, పోర్టబుల్ శబ్ద శ్రవణ యంత్రం ఇండియాలో మేడు లభించును. ఇందుకు సంబంధించిన వివరణకు ఆడగండి లేదా మా పేరూ మకు వ్రాయండి. పరీక్షించండి.

ధర రు. 295/- (స్థానిక పన్ను వేరుగ)

ELECTRONICS LIMITED

ఇండియాలో సోల్ డిస్ట్రిబ్యూటర్స్:

ఎలెక్ట్రానిక్స్ లిమిటెడ్

71, క్వీన్స్ రోడ్, బాంబే; కాపాల్ పేస్, న్యూఢిల్లీ; 7, వుడ్స్ రోడ్ మద్రాసు - 2.

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna
The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St., Madras-1. Editor S. SambhuPrasa